జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 11 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 64 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:54 AM , సూర్యాస్తమయం : 06:37 PM. దిన ఆనందాది యోగము : లంబన యోగము , ఫలితము: తలచిన పనులలో సమస్యలు వస్తాయి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు రష్యా అండ

**రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ వెల్లడి**

మాస్కో,మే10(ప్రజాజ్యోతి): ఉగ్రవాదంపై పోరాడుతున్న భారత్‌కు తమ మద్దతు ఉంటుందని రష్యా మరోసారి స్పష్టం చేసింది. మునుపటి ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సంప్రదింపుల పక్రియలో ఉన్న మిలిటరీ

మిగతా1 2లో..

## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

**తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత**
**కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి**
**సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు**

ములుగు,మే10(ప్రజాజ్యోతి): ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది.

మిగతా 2లో..

# జస్ట్ బ్రేక్..

## దెబ్బకు దిమ్మతిరిగిన పాక్

- నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం
- భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం
- యుద్ధం చేయడానికి సత్తా.. సత్తువ లేకుండా చేసిన భారత్
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- పరిమిత దాడులతో సైనికి శక్తిని చాటిన భారత్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్

### ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం

న్యూఢిల్లీ,మే10(ప్రజాజ్యోతి): దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి.. నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా... కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్

మిగతా 2లో..

## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

**రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించాం**
**సోషల్ మీడియాలో డొనాల్డ్ ట్రంప్ పోస్ట్**



వాషింగ్టన్,మే10(ప్రజాజ్యోతి): భారత్- పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి.

మిగతా 2లో..

## కాల్పుల విరమణకు అంగీకారం

**శాంతికి ఎప్పుడూ పాక్ కట్టుబడి ఉంటుంది**
**అమెరికాను కాళ్లావేళ్లా పడ్డ పాక్ ప్రభుత్వం**
**చివరకు శాంతి వచనాలు ప్రకటించిన పాక్ మంత్రి దార్**

ఇస్లామాబాద్,మే10(ప్రజాజ్యోతి): కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్టు పాక్ ప్రకటించింది. తక్షణం కాల్పులను విరమించేందుకు భారత్ కూడా అంగీకరించిందని పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. పాక్, భారత్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, భద్రతకు పాక్ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంది. తన

మిగతా 2లో..



## భారత్ దాడిలో పాక్ ఎయిర్ బేస్‌లు
# ధ్వంసం

- కోలుకోలేని దెబ్బ కొట్టిన రక్షణ దళాలు
- దేశం కోసం భారత్ బలగాలు ఎప్పుడూ సిద్ధమే
- దేశ సార్వభౌమత్వానికి సవాల్ విసిరితే సహించేది లేదు
- రక్షణశాఖ ప్రతినిధులు స్పష్టీకరణ
- ఆపరేషన్ సిందూర్‌లో కీలక ఉగ్రవాదులు హతం
- వివరాలు వెల్లడించిన రక్షణశాఖ వర్గాలు

న్యూఢిల్లీ,మే10(ప్రజాజ్యోతి): దేశ రక్షణ కోసం భారత సైనయం ఎల్లవేళలా సిద్దంగా ఉంటుందని రక్షణశాఖ ప్రతినిధులు స్పష్టం చేశారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడంలో ముందుంటామని అన్నారు. కొన్ని రోజులుగా భారత్, పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ఇరుదేశాల విదేశాంగ శాఖలు ప్రకటించాయి. ఈ ప్రకటన అనంతరం భారత సైనికాధికారులు మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై పాక్ అసత్యాలు ప్రచారం చేస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉంటామని, అయినప్పటికీ

మిగతా 2లో..

## ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

- అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం
- పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ

న్యూఢిల్లీ,మే10(ప్రజాజ్యోతి): పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా

మిగతా 2లో..

## పాక్‌కు దెబ్బమీద దెబ్బ

- రహిమ్యార్ ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేసిన భారత్
- స్వతంత్ర దేశంగా ప్రకటించకన్న బలూచీ
- వరుస దెబ్బలకు తోడు ఆర్థికంగా కుదేలు



న్యూఢిల్లీ,మే10(ప్రజాజ్యోతి): యుద్ధం వల్ల పాకిస్తాన్‌కు తేరుకోలేని దెబ్బ తగులుతోంది. పాక్ ఆర్థికంగా కోలుకోవడానికి ఇంకో వందఏళ్లు పడుతుందని అంటున్నారు. అసలుకే ఆర్థికంగా చితికి పోయిన పాక్ ఈ యుద్ధంతో భారీగా నష్టపోయింది. ఇంకా నష్టపోతుంది కూడా. భారత్ ఎంతో తెలివిగా పాకిస్తాన్ ఆర్థిక మూలాలను దెబ్బ తీస్తోంది. ఏయిర్‌బేస్‌లను టార్గెట్ చేసి ధ్వంసం చేస్తోంది. తాజాగా, దాదాపు 60 ఏళ్ల చరిత్ర కలిగిన రహిమ్యార్ ఏయిర్‌బేస్‌ను భారత్ ధ్వంసం చేసింది. ఈ ఏయిర్‌బేస్ రాజస్తాన్ సరిహద్దు

మిగతా 12లో..



# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

**జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం**

### 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన
### ప్రారంభ వేడుకలకు దూరంగా సీఎం రేవంత్

హైదరాబాద్,మే10(ప్రజాజ్యోతి): నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీ పడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి,

మిగతా 2లో..



## బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

- నివాళి అర్పించిన మంత్రి సవిత
- ఊరేగింపేగా స్వగ్రామానికి చేరిక
- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- హాజరవుతున్న మంత్రులు పవన్, అనిత, లోకేశ్

**ఒక నెల జీతం సాయంగా ప్రకటించిన బాలయ్య**

శ్రీసత్యసాయి,మే10(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ భౌతిక కాయం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థివదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని

మిగతా 12లో..





## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

- ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
- భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
- పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

న్యూఢిల్లీ,మే10(ప్రజాజ్యోతి): పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో

మిగతా 2లో..

## కాల్పుల విరమణపై అఖిలపక్షం

**ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు**
**అన్ని విషయాలు సమగ్రంగా చర్చించాలి**
**ప్రభుత్వానికి కాంగ్రెస్ డిమాండ్**
**కాల్పుల విరమణను స్వాగతించిన ఒమర్**
**శాంతికి భారత్ పెద్దన్న పాత్ర పోషించాలన్న మెహబూబా**

న్యూఢిల్లీ,మే10(ప్రజాజ్యోతి): భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రధాని

మిగతా 12లో..

## ఈ యేడాది ముందుగానే రుతు పవనాలు

**27న కేరళను తాకనున్న నైరుతి: ఐఎండి**

న్యూఢిల్లీ,మే10(ప్రజాజ్యోతి): నైరుతి రుతుపవనాలు ఈసారి మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ శనివారం తెలిపింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాక జులై 8 నాటికి భారత్ వ్యాప్తంగా విస్తరిస్తాయి. సాధారణంగా ప్రతి ఏడాది జూన్ 1 లేదా ఆ తర్వాత రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. దీంతో వర్షాకాలం ప్రారంభమైందని

మిగతా 12లో..

# సంపాదకీయం

## గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్ !

భాత్‌తో పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్థాన్ అబద్ధాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్ధంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రపంచానికి తెలియచేసి మార్కులు కొట్టేయాలన్న తపనలో అబద్ధాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్మకున్నా...ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది. జన్మన్ నియంత హిట్లర్‌ను ముంచినట్లే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ వచ్చినా దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్ధానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్ధం ముందున్నది. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇవ్వనుంది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్ధమంటే ఆషామాషీ కాదు. అ÷–దుకే భారత్ బలగాలను దెబ్బ తీసామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్ధాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. అసలు వాస్వాలను ప్రపంచానికి తెలియచేస్తోంది. భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పాకిస్థాన్ తప్పుడు ప్రచారంతో సోషల్‌మీడియాలో ఇలా వక్రబుద్ధిని చాటుకుంటున్నది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడు తున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శుక్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలకు నివేదించింది. పాకిస్థాన్‌తోపాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. నిజానికి భారత్ ప్రతిదాడితో పాక్‌లో అనేక స్థావరాలు దెబ్బ తిన్నాయి. నాలుగు ఫైట్ జెట్లను భారత దళాలు కూల్చేశాయి. లాహోర్ విమాన వ్యవస్థను కుప్పకూల్చింది. ఇవన్నీ బయటకు రాకుండా పాక్ నానా తంటాలు పడుతోంది. ఇందుకోసం అబద్ధాలను, అర్ధసత్యాలను ప్రచారం చేస్తోంది. వీటిని భారత రక్షణ శాఖ ఫోటోలతో సహా ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రపంచాన్ని అప్రమత్తం చేస్తోంది. అలాగే భారతదేశ ప్రజలు ఆందోళనకు, భావోద్వేగాలకు గురికాకుండా చూస్తున్నది. సందేహాలకు తావులేకుండా చేస్తున్నది. అంతేకాదు ప్రజలకు సైతం నకిలీ వార్తలను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించే ప్రచారాలకు శ్రీకారం చుట్టింది. పాకిస్థాన్ వైమానికదళం శ్రీనగర్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని, పలు జెట్ విమానాలను కూల్చడంతోపాటు–, భారత సైనికులను పట్టుకుందని, ఈ దాడిలో భారత్ తీవ్రంగా నష్టపోయిందని పాకిస్థాన్ మీడియా చానళ్లు ప్రచారం చేశాయి. పాక్ మంత్రులు సహా ఉన్నతాధికారులు ఆ కంటెంట్‌ను ప్రచారం చేశారు. భారత్ దీనిపై వెంటనే స్పందించింది. రియల్ టైమ్ ఫ్యాక్ట్‌చెకింగ్ ద్వారా ఆ వీడియో మూలాలను గుర్తించింది. పాక్ అసత్య ప్రచారానికి చెక్ పెట్టింది. వాస్తవానికి ఆ దృశ్యాలు 2024 ప్రారంభంలో పాకిస్థాన్‌లోని ఖైబర్‌లో జరిగిన మత ఘర్షణలకు సంబంధించినవిగా తేటతెల్లం చేసింది. తమదేశంలోనే జరిగిన దాడిని భారత్‌లో జరిగిన దాడిగా నమ్మించే ప్రయత్నం పాక్ చేసింది. భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మరో పుకారును సృష్టించింది. దానిని కూడా భారత్ తేటతెల్లం చేసింది. సెప్టెంబర్ 2024లో రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎంఐజీ 29 జెట్ క్రాష్ అయింది. ఆ పాత చిత్రాన్నే వక్రీకరించి పాకిస్థాన్ అనుకూల సోషల్ మీడియా అసత్య ప్రచారానికి తెరతీసింది. దానిని కూడా భారత్ ఆధారాలతో బయటపెట్టింది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్‌లు కూలిపోయాయని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలో నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించిందని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్థాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, పౌరులు మెసేజ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంటే లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముజఫరాబాద్‌లో సుఖోయ్ 30ఎంకేఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్థాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణె– అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉంద్రేవస్తి వద్ద కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించిందంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రాచారం చేసుకుంది. ఆ పోస్ట్‌ను షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్ము వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్లు జరిగాయని కూడా పాక్ ప్రచారానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబంధించినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెంట్‌ను షేర్ చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది. జలంధర్‌లో జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను ప్రజల్లో భయాందోళనలను సృష్టించడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే అది ఎప్పుడో పొలాల్లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో అని తేల్చింది. అదేవిధంగా పాకిస్థాన్ సైన్యం ఒక భారతీయ సైనికపోస్ట్‌ను నాశనం చేసిందని, అందుకు సంబంధించినదిగా చెప్తూ ఓ వీడియో వైరల్ చేసింది. అది అసత్యమని పీఐబీ గుర్తించింది. భారత సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని, ఆ వీడియో ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రచారం చేస్తున్నారని తెలిపింది. భారతదేశంపై పాకిస్థాన్ ప్రతీకారంగా క్షిపణి దాడి చేసిందనే సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతున్నది. అయితే అది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. షేర్ చేసిన వీడియో 2020 సంవత్సరంలో లెబనాన్‌లోని బీరుట్‌లో జరిగిన పేలుడుకు సంబంధించినదని తేల్చిచెప్పింది. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఫిదాయీన్ దాడి జరిగిందనేది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. సైనిక సిబ్బంది (సీవోఏఎస్) చీఫ్ జనరల్ వీకే నారాయణ్, నార్తర్న్ కమాండ్ ఆర్మీ అధికారికి సైనిక సంసిద్ధతకు సంబంధించి ఒక రహస్య లేఖను పంపారనేదిని అబద్ధమని, జనరల్ వీకే నారాయణ్ సీవోఏఎస్ కాదని, ఆ లేఖ పూర్తిగా నకిలీదని పీఐబీ స్పష్టంచేసింది. భారత సైన్యం అమృత్‌సర్‌లోని సొంత పౌరులపై దాడి చేయడానికి అంబాలా ఎయిర్‌బేస్‌ను ఉపయోగించుకుందని కూడా పాకిస్థాన్ సోషల్‌మీడియాలో అసత్యప్రచారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమంటూ పీఐబీ తెలిపింది. భారతదేశంలోని విమానాశ్రయాల్లోకి ప్రయాణికులను నిషేధించారని కూడా ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ నకిలీ కథనాన్ని పీఐబీ ఖండించింది. అసత్య ప్రచారాలు, వైరల్ అవుతున్న చిత్రాలు, వీడియోలకు సంబంధించిన వాస్తవాలను ఎప్పకప్పుడు రట్టు– చేస్తూ పాక్, దాని అనుకూల శక్తుల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తున్నది. ఇలాటి ప్రచారాలతో సొంత ప్రజలను ఎంతకాలం నమ్మిస్తారన్నది చూడాలి. యుద్ధంలో తెగువ చూపే ధైర్యం లేక జనావాసాల్లో దాడులకు తెగబడుతున్న పాక్‌ను భారత సైన్యం తిప్పికొడుతోంది.

# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

మొదటిపేజీ తరువాయి..

మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్–2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,– పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు– చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె–క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ–ల్లో పాల్గొంటున్నారు.

## కాల్పుల విరమణకు అంగీకారం

మొదటిపేజీ తరువాయి..

సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా శాంతిస్థాపనకు ప్రయత్నిస్తుందని ఎక్స్ వేదికగా విదేశాంగ మంత్రి ఓ పోస్టు పెట్టారు. శనివారం వరకూ భారత్, పాక్ మధ్య తీవ్రస్థాయి ఉద్రికత్తలు నెలకొన్న విషయం తెలిసిందే. మూడు రోజుల నుంచీ పాక్ మిస్సైళ్లను ధ్వంసం చేస్తున్న భారత్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇకపై జరిగే ప్రతి ఉగ్రవాద చర్యను యుద్ధ చర్యగా భావిస్తామని భారత వర్గాలు పేర్కొనడం ఒక్కసారిగా పరిస్థితిని మార్చేసింది. భారత్ భారీ ఆపరేషన్‌కు సిద్ధమవుతోందన్న సంకేతాలు వెలువడ్డాయి. అయితే, యుద్ధం తప్పదని అనుకుంటున్న తరుణంలో భారత్, పాక్ యుద్ధ ప్రకటనకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు పేర్కొనడం ఆ వెంటనే పాక్ స్పందించడం ఆసక్తికరంగా మారింది. భారత్–పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు క్రమంగా యుద్ధం దిశగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇరు ప్రాంతాల్లో దాడులు కొనసాగుతుండగా, సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో యుద్ధ వాతావరణం పెరుగుతోంది. ఇదే సయమంలో పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో మాట్లాడుతూ, భారతదేశం తన దాడుల చర్యను ఆపితే, పాకిస్తాన్ కూడా అదే చేస్తుందన్నారు. ఈ ప్రకటన, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చకుండా సంయమనం పాటించాలనే సంకేతాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం భారత్ పాకిస్తాన్‌లోని మూడు కీలక వైమానిక స్థావరాలపై దాడులు చేసింది. ఈ స్థావరాలు షోర్కోట్‌లోని రఫీకీ ఎయిర్‌బేస్, చక్వాల్‌లోని మురిద్ ఎయిర్‌బేస్, రావల్పిండిలోని నూర్ ఖాన్ (చక్లాలా) ఎయిర్‌బేస్‌లు ఉన్నాయి. భారత్ గగనతల–ఉపరితల క్షిపణులతో ఈ దాడులు చేసింది. దీంతో పెద్ద ఎత్తున నష్టం ఏర్పడింది. అయినప్పటికీ పాకిస్తాన్ మాత్రం తమ వైమానిక దళ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తోంది. ఎంత నష్టం జరిగినా కూడా పాకిస్తాన్ మాత్రం అదే పాట పాడుతోంది. మరోవైపు పాకిస్తాన్ తీరును చూసి టర్కీ సహ ఏ దేశాలు కూడా సపోర్ట్ చేయడం లేదు. చైనా పరోక్షంగా సపోర్ట్ చేస్తున్నా కూడా ప్రస్తుతం మాత్రం పాకిస్తాన్ ఏకాకిగా మారిపోయింది. ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో తమ దేశాన్ని కాపాడాలని పాకిస్తాన్.. అగ్రరాజ్యమైన అమెరికాను వేడుకుంది. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో సూచించారు. ముందుగా దాడులు చేసింది పాకిస్తాన్ కాబట్టి, భారత్ విషయంలో తప్పులేదన్నారు. ఈ క్రమంలో భారతదేశం తన దాడుల చర్యను ఆపేస్తే, మేము కూడా ఆపేస్తామని పాక్ ఉపప్రధాని అన్నారు.

# జస్ట్ బ్రేక్..

మొదటిపేజీ తరువాయి..

కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్ధానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్ధానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్–పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగి స్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గతోచని పరిస్థితుల్లో పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవాలంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపుకోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది. భారత్‌పై ఇటీవల పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ దేశ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా మరోసారి తన నీచ బుద్ధిని, చేతకానితనాన్ని చాటుకున్నారు. ఇందుకు నిస్సిగ్గుగా పార్లమెంటును వేదికగా చేసుకున్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే మదర్సాలలో చదువుకునే విద్యార్థులను రెండవ రక్షణ కవచంగా ఉపయోగిస్తామని ఖవాజా ఆసిఫ్ పార్లమెంటులో ప్రకటించారు. అయితే భారతదేశం ప్రతీకార చర్యతో పాకిస్థాన్ పూర్తిగా భయపడింది. మధ్యవర్తిత్వం కోసం అమెరికాను ఆశ్రయించింది. అమెరికా భారత్– పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించింది. పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించింది. భారత్–పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.. కాల్పుల విరమణకు భారత్–పాక్ అంగీకరించాయి.. భారత్–పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించాం.. రాత్రంతా భారత్–పాకిస్థాన్‌లతో చర్చలు జరిగాయి.. రెండు దేశాలకు నా అభినందనలు.. తక్షణమే కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే పాక్ గతచరిత్ర చూస్తే ఏనాడు కాల్పుల విరమణను పాటించలేదు. ఇప్పుడు ఎలా అంగీకరిస్తారన్నది చూడాలి.

# ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

మొదటిపేజీ తరువాయి..


ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్–పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు–చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది. ఇకపోతే పాకిస్థాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్చలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత సులువుగా నమ్మకూడదని అంటున్నారు. గతానుభవాలే ఇందుకు నిదర్శనమిన చెబుతున్నారు. భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్థాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని బయం కూడా పాక్‌లో ఉందంటున్నారు. పహల్గాంలో పర్యాటకానికి వచ్చిన వారిని మతం అడిగి మరీ పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డాక దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది.

## భారత్ దాడిలో పాక్ ఎయిర్ బేస్‌లు

# ధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

భారత సైన్యం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని వెల్లడించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ దాడులకు తెగబడితే దీటుగా సమాధానమిస్తామని స్పష్టం చేశారు. భారత్‌పై కవ్వింపు చర్యలకు దిగి పాక్ తీవ్రంగా నష్టపోయిందని ఇండియన్ ఆర్మీ తెలిపింది. భారత్–పాకిస్తాన్ కాల్పుల విరమణ ప్రకటన తర్వాత శనివారం విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. భారత్ రా–400తోపాటు– బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన ఓఎ–17 నాశనం చేసిందంటూ పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. ఊ–400 సేఫ్ అని.. భారత ఆర్మీకి ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు.భారత సాయుధ దళాలు పాకిస్తాన్‌లోని ప్రార్థనా స్థలాలను భారత్ టార్గెట్ చేయలేదని చెప్పారు. సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్, భటిండా, నలియా, భుజ్‌లోని మన వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని పాకిస్తాన్ అసత్య ప్రచారం చేసిందని పేర్కొన్నారు. పాకిస్తాన్ ఆర్మీ బేస్‌లను, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను భారత సైన్యం ధ్వంసం చేసిందని చెప్పారు. ఇక పాకిస్తాన్ ఎలాంటి కవ్వింపు చర్యలకు దిగినా దీటుగా జవాబిస్తామని సోఫియా ఖురేషి హెచ్చరించారు. కొన్ని రోజులుగా భారత్‌పై పాక్ అవాస్తవాలు ప్రచారం చేస్తోంది. ఎస్–400, బ్రహ్మోస్ వ్యవస్థలపై వాళు దాడి చేశారనడం అవాస్తవం. సిర్సా, జమ్మూ, బఠిండా, భుజ్‌లపై దాడి పాక్ దాడి చేశామని ప్రచారం చేసింది. అది కూడా అబద్ధం. నలియా, పఠాన్‌కోట్ వాయుసేన స్థావరాలకు నష్టం కలిగించామని, చండీగఢ్ ఆయుధాగారంపై దాడి చేసినట్లు– పాక్ తప్పుడు ప్రకటనలు చేసింది. ప్రార్థనా మందిరాలపై భారత్ దాడి చేసిందని అంటోంది. భారత్ లౌకిక దేశం.. ప్రార్థనా మందిరాలపై ఎప్పుడూ దాడి చేయదు. మనం చేసిన ప్రతిదాడులతో పాక్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది. పాకిస్థాన్ రాడార్, క్షిపణి రక్షణ వ్యవస్థలను నిర్వీర్యం చేశాం. కర్దు, సర్గోధా, జకోదాబాద్‌లోని పాక్ వాయుసేన స్థావరాలను భారత దళాలు ధ్వంసం చేశాయి. నియంత్రణ రేఖ పొడవునా పాక్‌కు తీవ్ర నష్టం కలిగించాం. కాల్పుల విరమణకు అంగీకరించినా నిరంతరం సైన్యం పూర్తి సన్నద్ధతతో ఉంటుంది' అని భారత సైనికాధికారులు వివరించారు. విలేకర్ల సమావేశంలో ఆర్మీ అధికారి రఘు నాయర్, వ్యోమికా సింగ్న సోఫియా ఖురేషిలు మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో జైష్–ఎ–మొహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలకు సంబంధించిన కీలక ఉగ్రవాదులను భారత ఆర్మీ మట్టుబెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మే 7వ తేదీ బుధవారం



తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని లష్కరే తోయిబా, జైషేతోపాటు– తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. భారత దాడుల్లో 100మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు– అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, చనిపోయిన వారిలో లష్కరే తోయిబా, జైషే ఉగ్రసంస్థల్లో కీలకంగా ఉన్న ముదస్సర్ ఖాదియన్ ఖాస్, హాఫీజ్ ముహమ్మద్ జమీల్, మొహమ్మద్ యూసుఫ్ అజార్, ఖలీద్ (అబు ఆకాషా), మొహమ్మద్ హసన్ ఖాన్ అనే ఐదుగురు ఉగ్రవాదులు ఉన్నారని వర్గాలు తెలిపాయి. ఇందులో మొహమ్మద్ యూసుఫ్ అజార్.. జైషే చీఫ్ మసూద్ అజార్ బావమరిది అని నివేదికలు వెల్లడించాయి. కాగా, ఈ దాడుల్లో మసూద్ ఇప్పటికే తన సోదరుడిత్ సహా 10 కుటు–ంబ సభ్యులు, నలుగురు సన్నిహితులను కోల్పోయాడు. ఈ విషయాన్ని అంగీకరిస్తూ లేఖ కూడా విడుదల చేశాడు. ఎయిర్ ఇండియా హైజాక్ సూత్రదారి తొలగించబడిన ఈ ఉగ్రవాదులు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలలోని అత్యంత ఉన్నత స్థాయి వ్యక్తులలో కొందరు, లష్కరే తోయిబా మరియు జైషే మొహమ్మద్ రెండింటితో బలమైన సంబంధాలు కలిగి ఉన్నారు.

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు రష్యా అండ

మొదటిపేజీ తరువాయి..

ఆర్డర్లను వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొంది. భిన్న రూపాల్లో ఉన్న ఉగ్రవాదంపై పోరాడుతున్న మనకు పూర్తి మద్దతు ఇస్తామని రష్యా హామీ ఇచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పేర్కొన్నారు. రష్యా విజయోత్సవాల్లో ఆయన భారత్ పరతినిధిగా పాల్గొన్నారు. పుతిన్‌నుకలిసి అభినందనలుతెలిపారు. మాస్కో పర్యటన ముగించుకొని భారత్‌కు బయలుదేరిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. మాస్కోలో నిర్వహించిన విక్టరీ డే పరేడ్‌లో భారత్ తరఫున రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పాల్గొన్నారు. అనంతరం రష్యా రక్షణశాఖ సహాయ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గతంలో రూపొందించుకున్న నిబంధనలు, వరుస సంప్రదింపుల ద్వారా సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. సీమాంతర ఉగ్రవాదంపై చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించడంపై రష్యాకు భారత్ ధన్యవాదాలు తెలిపింది.

## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

మొదటిపేజీ తరువాయి..

సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ – పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్– పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి. అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు– చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు– గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్–పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.

## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

మొదటిపేజీ తరువాయి..

అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని భారత్, పాక్ వేర్వేరు ప్రకటనల్లో ధ్రువీకరించాయి. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ డోభాల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు– చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

మొదటిపేజీ తరువాయి..

పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు. భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

# వీరుడా నీ త్యాగాన్ని వృధా కానివ్వం

- యువత దేశ రక్షణ కోసం తుపాకులు పట్టాలి - దేశ రక్షణకై నేను సైతం తుపాకీ పడతాను
- అమర వీర జవాన్ మురళి నాయక్‌కు నివాళుల కార్యక్రమంలో
- శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సంచలన వ్యాఖ్యలు





**ఖానాపూర్ మే 10( ప్రజా జ్యోతి) :** ప్రస్తుతం జరుగుతున్న దేశ పరిస్థితుల దృశ్య అవసరమైతే నేను సైతం తుపాకి పడతానని నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు యుద్ధం ఎప్పుడూ వచ్చిన దాన్ని 'ఢీ' కొట్టడానికి దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా యువత ముందు వరుసలో ఉండాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పిలుపు నిచ్చారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రముఖలతో వీరోచితంగా పోరాడి అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం 2నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. యుద్ధమే వస్తే నేను సైతం తుపాకీ పట్టి రణరంగంలో ఉండి పోరాడుతానని స్పష్టం చేశారు.దేశం కోసం అమరుడైన జవాన్ మురళి నాయక్ త్యాగం వృధా పోదని అన్నారు.మురళి నాయక్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, దేశ రక్షణ కోసం పాటు పడాలన్నారు.యావత్ దేశం, తెలంగాణ రాష్ట్రం భారత సైనిక దళాలకు పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు.మురళి నాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబాలు సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు అనంతరం మాజీ జవానులు డాకురే శత్రుఘున్, నరోటె వినాయక్ లను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,వెడ్మ ఫౌండేషన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, యువతి, యువకులు పాల్గొన్నారు.

## జిల్లాలో మైనర్ డైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

- మైనర్లు తల్లిదండ్రులు కలుపుకొని 107 మందికి కౌన్సిలింగ్
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 10 (ప్రజా జ్యోతి) :** శనివారం రోడ్డు ప్రమాదాల నియంత్రణ లో బాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలోనిఅన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మైనర్ డ్రైవింగ్ లపై తనిఖీలు నిర్వహించారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో 70 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు 70 వాహనాలు మైనర్లు తల్లిదండ్రులు కలుపుకొని 107 మందికి ఏఎస్పీ బైంసా అవినాష్ కుమార్ రాజేష్ మీన ఏ.ఎస్పీలు నిర్మల్ లొ స్వయంగా కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. మోటార్ వాహన చట్ట ప్రకారం వాహన యజమాని బాధ్యత వహిస్తు తల్లి దండ్రులు తమ మైనర్ వాళ్ల బాలికలు కదలికలను గ్రహించాలని అన్నారు జిల్లాలోని 19 పోలీస్ స్టేషన్లో పరిధిలో అక్కడ ఎస్సైలు సిఐ మండల డ్రైవింగ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్ భైంసా రాజేష్ మీన ఏ.ఎస్పీ నిర్మల్, అన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, ప్రొబేషనరీ ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోనేకర్ కుమ్ర ఐదు గోత్రాల వంశ పెద్ద దేవుడు (బడా దేవ్) గంగ స్నానం



**ఆదిలాబాద్ బ్యూరో మే 10, (ప్రజా జ్యోతి) :** జైనథ్ మండలం పెండల్వాడ లో చించుఘాట్ గ్రామానికి చెం దిన సోనేకర్ కుమ్ర ఐదు గో త్రాల వంశ పెద్ద దేవుడు (బడా దేవ్) శనివారం ఉదయం గంగ స్నానం ఆచరించి ప్రత్యేక పూ జలు చేశారు. ఈ సందర్భంగా కొమురం రాజు పటేల్ మాట్లా డుతూ ఆదివాసి సంప్రదాయం లో పెద్ద దేవుడు (బడా దేవ్) పండుగ యావత్ భారత దే శంలో మహారాష్ట్ర, చత్తీస్గడ్, ఒడిస్సా, రాజస్థాన్, మధ్యప్ర దేశ్, ఆంధ్రప్రదేశ్, మణిపూర్, ఈశాన్య రాష్ట్రంలో నిర్వహిస్తా రని తెలిపారు. వంశంలో చని పోయిన వారికి కర్మకాండ నిర్వ హిస్తూ గంగ స్నానం చేస్తారు. కొత్తగా పెళ్లి అయిన కోడళ్లను పరిచయం చేస్తూ మహా పూజ ఆదివారం రోజు నిర్వహిస్తారు. పెళ్లి అయిపోయిన ఆడపడు చులు, కొత్తగా వచ్చిన అల్లుల కు ఇప్పపువ్వు తో చేసిన మ హా ప్రసాదంగా ఇస్తారు. ఆచార వ్యవహారాల ప్రకారం ఇప్పపు వ్వు, బెల్లం, లడ్డూలు తోపాటు తాగడానికి కళ్ళు కూడా ఇస్తా రు. ముఖ్యంగా రాజగోండుల లో వున్న నాలుగు ఫ్రాట్రైర్స్ కు నాలుగు పేర్లున్నాయి. ఎర్వెన్ సాగా (సెవెన్ బ్రదర్స్ ప్రాట్రీ) సెర్వెన్ సాగా (సిక్స్ బ్రదర్ ప్రా ట్రి), సివెన్ సాగా ( పాయు బ్రదర్ ప్రాట్రి), నల్వెన్ సాగా (ఫోర్ బ్రదర్ ప్రాట్రి) హిందువు లు ఎలాగైతే సగోత్రీకులను వివాహం చేసుకోరో, అలాగే గోండులు కూడా ఒక ప్రాట్రి కి చెందినవారు మరొక ప్రాట్రి కి చెందిన వారిని వివాహం చేసు కోరు. ఈ వ్యవస్థకు మూల పు రుషుడిగా గోండులు ఒక వీరు డిని కొలుస్తారు. అతడే పెర్సపే న్. ఈ కార్యక్రమంలో కట్టదాల్ కుమ్ర గణపతి, కుమ్ర అర్జున్, దేవరి ఆనందరావు, గ్రామస్తు లందరూ ఉన్నారు.

## అపరిచిత కాల్స్ ద్వారా మోసపోయిన వ్యాపారి




మందమర్రి, మే 10 (ప్రజాజ్యోతి) : మందమర్రి పట్టణంలో 96,482 రూపాయలు మోసపోయిన ఘటన చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని వ్యాపారికి బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా సిమెంట్ రేకులు కావాలని గురువారం డెలివరీ చేయాలని అన్నారు. మరసటి రోజు ఫోన్ చేసి రేకులు అమౌంట్ పంపుతాము అని వాట్సాప్ ద్వారా క్యూ ఆర్ కోడ్ పంపి ఒక రూపాయి పంపమనడంతో సదరు వ్యాపారి పంపినట్లు వెంటనే రెండు రూపాయలు తిరిగి వ్యాపారికి వచ్చినట్లు తెలిపారు. అలాగే మరో రెండు మూడు లింకులు పంపి వాటిని ఓపెన్ చేయమని చెప్పడంతో ఓపెన్ చేసినా అనంతరం తన అకౌంట్ నుండి డబ్బులు పోయినట్టు గురించిన వ్యాపారి సైబర్ క్రైమ్ 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## మంత్రుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నడాక్టర్ కిరణ్ కుమార్




**ఖానాపూర్ మే 10 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో వైద్యో నారాయణ హరి అన్న చందంగా డాక్టర్ విజయవంతంగా వృత్తి ధర్మాన్ని పాటిస్తూనే సామాజిక ఆర్థిక సేవ తో పాటు ఆరోగ్యపర రన్వేలో ఫలితం రానించిన ఖానాపూర్ పట్టణ నివాసి కిరణ్ కుమార్కు రాష్ట్ర మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఇటీవల ప్రతిభ అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా డాక్టర్లతోపాటు ఖానాపూర్ ప్రాంత డాక్టర్లు సామాజికవేత్తలు క్రీడ ఆసక్తిపరులు కిరణ్ కుమార్ ను అభినందించారు వైద్య వృత్తి తో పాటు సామాజిక సేవలో మరింత రాణించాలని ఆకాంక్షించారు

## మండలానికి 15 లక్షల 28 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ఎల్లారెడ్డి మే-11(ప్రజా జ్యోతి) :** ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కులు 55 మంది లబ్ధిదారులకు15 లక్షల 28 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా గారి ఆధ్వర్యంలో సంతోష్ నాయక్ శనివారం ఆయా గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు యూత్, అధ్యక్షులు గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు వీడ్కోలు పలికిన కంది శ్రీనివాస రెడ్డి




**ఆదిలాబాద్ బ్యూరో మే 10, (ప్రజా జ్యోతి) :** హజ్ యాత్రికులకు ఆదిలా బాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘనంగా వీడ్కో లు పలికారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఈద్గా వద్ద నిర్వ హించిన కార్యక్రమంలో ఆయ న పాల్గొని యాత్రకు వెళ్తున్న ముస్లీం సోదరులను పూలమా లలు నమాజ్ రుమాళ్లతో స త్కరించారు. హజ్ యాత్ర ముస్లీం సమాజంలో ఒక పవి త్రమైన ఘట్టమని, అల్లాహ్ పి లుపుతో హజ్ వెళ్తున్న యాత్రీ కుల ప్రయాణం సురక్షితంగా, సఫలంగా సాగాలని ఆకాంక్షి స్తూ వారికి శుభాకాంక్షలు తెలి పారు. అంతకు ముందు యా త్రికులు తమ కుటుంబ సభ్య లతో కలసి మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిప ల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, నాయకులు ఎం.ఏ షకీల్, ము జాహిద్దీన్, మొహమ్మద్ రఫీక్, షేక్ ఖలీం, అంజద్ ఖాన్, తోఫి క్, అస్బాత్ ఖాన్, యాత్రికుల కుటుంబ సభ్యులు, బంధు మి త్రులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సైనికుల క్షేమం కోసం గ్రామాల్లోని దేవాలయాల్లో పార్టీల కతీతంగా ప్రత్యేక పూజలు నిర్వహించాలి

- నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథోడ్




**ఖానాపూర్ మే 10 (ప్రజా జ్యోతి) :** భారత్ పాకిస్థాన్ మధ్య జరుగుతున్న పోరులో దేశ సైనికులకు ఎలాంటి హాని జరుగకుండా చూడాలని కోరుతూ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఉట్నూర్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఉట్నూర్‌లోని వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "భారత సైనికులు పాక్ ఉగ్రముఖలను మట్టుపెట్టేందుకు తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే ఉగ్రదేశం లేకుండా చేయాలనేది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమని కొనియాడారు. 140 కోట్ల మంది దేశ ప్రజల మద్దతు ఇండియన్ ఆర్మీకి ఉందని పేర్కొన్నారు.భారత సైన్యం క్షేమం కోరుతూ గ్రామ గ్రామాన పార్టీల కతీతంగా దేవాలయాల్లో పూజలు నిర్వహించాలని సూచించారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తున్నారా, తల్లిదండ్రులు జర జాగ్రత్త



- ఇద్దరు వేర్వేరు మైనర్ కొడుకు లకు వాహనాలు ఇచ్చిన తం డ్రులపై కేసులు
- మొదటిసారి కౌన్సిలింగ్ చేసి విడిచిపెట్టిన తర్వాత మళ్లీ ని ర్లక్ష్యంగా నిబంధనలు అతిక్ర మించిన వారిపై కేసులు నమో దు చేస్తాం
- ఆదిలాబాద్ టూ టౌన్ లో ఒక కేసు, ఆదిలాబాద్ రూరల్ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు
- మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులను నమోదు చేస్తాం
- మైనర్లు వాహనాలు నడిపి ప్ర మాదాలకు గురి అవుతున్నా రు. ప్రమాదాలకు గురి చేస్తు న్నారు
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో మే 10, (ప్రజా జ్యోతి) :** గతవారం జిల్లా వ్యాప్తంగా 295 మైనర్ లు నడిపిన వాహ నాలను వారం రోజుల పాటు తాత్కాలికంగా జప్తు చేసి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ అంద జే సిన తర్వాత నిన్న రాత్రి ఆది లాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆదిలాబాద్ టూ టౌన్ పో లీస్ స్టేషన్ లో ఇద్దరు మైనర్లకు వాహనాలు ఇచ్చిన తండ్రులపై వేరువేరుగా రెండు కేసులు న మోదు చేయ బడ్డాయని ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాలలో ఆదిలాబాద్ టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు 17 సంవ త్సరాల మైనర్ యువకునికి తండ్రి వేణుగోపాల్ పై ఆదిలా బాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో 125 బిఎన్ఎస్ సెక్షన్ ప్రకా రం క్రైమ్ నెంబర్ 224/25 తో కేసు నమోదు చేయడం జరి గిందని తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో నర్స య్య, తన కొడుకు 12 సంవ త్సరాల వ్యక్తికి వాహనాన్ని ఇ చ్చి నందున పొచ్చర గ్రామం వద్ద వాహనాన్ని సీజ్ చేసి ఇ చ్చిన తండ్రి నరసయ్య పై 125 బి ఎన్ ఎస్ సెక్షన్ ప్రకారం క్రై మ్ నెంబర్ 138/25తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిర్లక్ష్యం వహించిన, నిబంధన అతిక్రమించి మైనర్ల కు వాహనాలను ఇచ్చిన తల్లి దండ్రుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హె చ్చరించారు. మైనర్లు వాహనా లు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అదేవిధంగా ప్రమాదాలకు గురి చేస్తున్నార ని విషయాన్ని గమనించి తల్లి దండ్రులు మైనర్లకు వాహనా లు ఇవ్వకుండా ఉండాలని సూచించారు. మైనర్లు అరత వచ్చేంతవరకు ఆగి వాహన లై సెన్స్ ను పొందిన తర్వాత వా హనాలు నడపాలని లేనియె డల తల్లిదండ్రులపై అనవస రంగా కేసులు నమోదు అవు తున్నాయి అనే విషయాన్ని గ్రహించాలని సూచించారు.

## భారత జవాన్‌కి సింధూరం దిద్దిన బిజెపి నాయకులు



**బెల్లంపల్లి, మే 10(ప్రజాజ్యోతి) :** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భారత జవాన్ గా విధులు నిర్వహిస్తున్న తాండూర్ మండల నివాసి పుప్పాల లక్ష్మణ్ ఇటీవల సెలవుల నిమిత్తం ఇంటికి వచ్చి మరల అత్యవసర పరిస్థితుల్లో భారత ఆర్మీ పిలుపుమేరకు విధుల్లో చేరడానికి జమ్మూ కాశ్మీర్ వెళుతున్న సైనికుడిని సింధూరం దిద్ది పూలమాల,శాలువాతో వారి నివాసం వద్ద బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.పాకిస్తాన్ ఉగ్రమూకల అంతం కొరకు భారత ఆర్మీ నిరంతరంగా కృషి చేస్తుందని జవాన్ ల పాత్ర కీలకమని అన్నారు.భారత ఆర్మీకి దేశ పౌరులంతా కూడా అండగా నిలబడాలని కోరారు భారత ఆర్మీ జవాన్ ల కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు తుకారం మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,కోమండ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పుప్పాల మోహన్, మురళి,శోభన్,బానేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- క్రమశిక్షణ ఉంటేనే వృత్తిలో విజయం - శిక్షణ తరగతుల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకరరావు






**బెల్లంపల్లి, మే 10(ప్రజాజ్యోతి) :** దేశంలో, న్యాయవ్యవస్థలో రోజూ అనేక కొత్త చట్టాలు వస్తున్నాయని, వాటి పట్ల న్యాయవాదులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలి అని, అలా ఉంటేనే వృత్తిలో విజయం సాధించడం జరుగుతుందని, న్యాయవాదులకు క్రమ శిక్షణ కూడా చాలా ముఖ్యం అని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకరరావు అన్నారు. మంచిర్యాలలోనీ సుచిత్ర ఇన్ హోటల్లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు, రేపు రెండు రోజులు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి న్యాయవాదికి క్రమ శిక్షణ ముఖ్యం అన్నారు. చట్టాలపై అవగాహన లేకుండా వృత్తిలో విజయం సాధించలేరనీ తెలిపారు. బెంచ్ అండ్ బార్ రిలేషన్ నేర్చుకోవాలని అన్నారు. సామాజిక బాధ్యతతో న్యాయవాదులు కక్షిదారులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల ఏమాజి, జాడి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి శైలజ, వేణుగోపాల్ రావు, రమేష్ మక్కడ్, ఎం. శ్రీనివాస్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, కార్యదర్శి మురళి, సీనియర్ న్యాయవాదులు రాజన్న, చిట్ల రమేష్, రాజేష్ గౌడ్, రవీందర్‌రావు, రవీందర్, భుజంగరావు, గంగయ్య, వివిధ జిల్లాల నుండి 400 మంది న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభకాంక్షలు తెలిపిన గజానంద్ నాయక్



**నార్నూర్ మే 10(ప్రజా జ్యోతి) :** ఉమెన్ రేట్స్ అధ్యక్షులు సుల్తాన్ ఖాన్ జన్మదిన సందర్భంగా జసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మరెన్నో జన్మదిన జరుపుకోవాలని ఆరోగ్యాలతో. ఉండాలని అయనతో పాటు జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం %ఈజూజూ% ధర్మేందర్ ఆడే మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ షేక్ దాది అలీ రాథోడ్ సుభాష్ టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ ఖాన్ ముక్తార్ దేవిక బాయి షేక్ హుస్సేన్ జాక్రుల ఖాన్ రాథోడ్ అశోక్ తదితరులున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో రైతాంగానికి పెద్దపీట

### - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, మే 10 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు.శనివారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి మరియు తిమాజీపేట మండల కేంద్రంలో సబ్సిడి కింద మంజూరైన స్ప్రిక్లర్లను లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు రుణమాఫీ కింద 24 వేల కోట్ల రూపాయలు వెచ్చించిందని,సన్న వడ్లకు బోనస్ ఇస్తుందని,షరతులు లేకుండా ధాన్యం కోనుగులు చేసి వ్యవసాయ యాంత్రీకరణను రైతాంగానికి మరింత దగ్గర చేయడానికి ప్రయత్నిస్తుందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉ ందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణా రావు,మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు కోటయ్య యాదవ్,మైనారిటీ నాయకుడు ఖాజా బాబా,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వినోద్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే డా రాజేష్ రెడ్డి






**నాగర్ కర్నూల్,(టౌన్) మే 10 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేదలసంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు అర్హులైన పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని,సమాజం లోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందనన్నారు.ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు కొనియాడారు. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయమే కాక సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

## పాలెంలో డిగ్రీ కళాశాల రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

### - ప్రిన్సిపల్ పి రాములు



**నాగర్ కర్నూల్, మే 10 ప్రజా జ్యోతి** బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల 2 వ, సెమిస్టర్ పరీక్షా ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ డా.పి.రాములు విడుదల చేశారు.అనంతరం మాట్లాడుతూ.. రెండో సెమిస్టర్ లో విద్యార్థులందరూ 43% ఉత్తీర్ణులయ్యారని విద్యార్థులు ఫలితాలను కళాశాల వెబ్సైట్లో చూసుకోవచ్చని అన్నారు.

## సైనికుల సాహసం వల్లే భారతదేశం సురక్షితం

### - జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహా



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 10 (ప్రజా జ్యోతి):** సైనికుల సాహసం వల్లనే భారతదేశం ఎంతో పటిష్టంగా, సురక్షితంగా ఉందని అని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపుర్ల గ్రామ యువకుడు అనిల్ అగ్నివీర్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ సైన్యంలో చేరాలనే ఆలోచన ఎంతో గొప్పదని ఇది అందరికీ స్ఫూర్తి దాయకమని కొనియాడారు. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ ఈ యువకుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. పట్టిష్టమైన భారత సైన్యం ముందు పాకిస్తాన్ తోక ముడుచుకోవాల్సిందే అని కొద్దిగాటించారు. ఈ కార్యక్రమంలో చిన్నపొర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, తపస్ జిల్లా సహకార్యదర్శి శేషప్ప, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణ, గోపాల్, తిరుపతి నాయక్, లక్ష్మణ్ గ్రామ యువకులు రవికుమార్, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### చెక్ పోస్ట్ దగ్గర

## అప్రమంతంగా ఉండాలి


### మక్తల్ సీఐ రామ్ లాల్




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 10 (ప్రజా జ్యోతి):** రబి సీజన్ సందర్భంగా పోరుగు రాష్ట్రం నుండి నారాయణపేట జిల్లాకు వరి ధాన్యం రాకుండా జిల్లా పరిధిలో ఆరు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయగా శనివారం సాయంత్రం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని కృష్ణ బ్రిడ్జ్ బోర్డర్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మఖ్తల్ సిఐ రాంలాల్దఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం వాహనాలను తనిఖీ చేయగా కర్ణాటక నుండి వస్తున్న వరి ధాన్యంతో కూడిన లారీని తిప్పి పంపడం జరిగిందని తెలిపారు. చెక్పోస్టు దగ్గర ఉన్న పోలీస్, రెవెన్యూ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక నుండి వారి ధాన్యంతో ఉన్న వాహనాలను నారాయణపేట జిల్లాలోకి అనుమతించరాదని సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద 24%ఇ%7 అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. వాహనాలకు సంబంధించిన ప్రతి వాహన నంబర్లను రిజిస్టర్లు నమోదు చేయాలని తెలిపారు. ధాన్యంతో వాహనాలు వస్తే రిటర్న్ పంపించాలి లేదా రెవెన్యూ అధికారులకు అప్పగించాలని తెలిపారు.

# శనేశ్వర స్వామికి తిల, తైల పూజలు

### - పరమశివునికి రుద్రాభిషేకం, అర్చనలు

**నాగర్ కర్నూల్, మే 10 ప్రజా జ్యోతి** బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ విశ్వవాసు సంవత్సరం వైశాఖ మాసం శుక్ల శని త్రయోదశి శనివారం నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేఖ పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం రోజున అష్టమి,నవమి, త్రయోదశి చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు.ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉంటుందని అన్నారు.మీన రాశి నుండి మేష రాశి వరకు గల వారికి జన్మరీత్యా గోచార రీత్యా ఉన్న సంచారంలో శని గ్రహదోష పరిహార నిమిత్తం శనీశ్వర స్వామికి శక్తి కొలది తిలతైల అభిషేక పూజలు,అష్టోత్తర పూజలు, స్వామివారిని దర్శించుకోవడం, ఆరాధించడం,నామం జపించడం విశేష ఫలితం ఉ ంటుందన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు, అర్చనలు, జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేసి, గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించిన భక్తులందరికీ అల్పాహారంతోపాటు అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్,పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్,ఉ మమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థి మహేశ్వరీ కుటుంబానికి ఆర్థికసాయం





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 10 (ప్రజా జ్యోతి):** వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నర్సింగ్ విద్యార్థి కుటుంబాన్ని బిజెపి నేతలు పరామర్శించారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ మాగనూర్ మండలం గురురావ్ లింగంపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరి అనే నర్సింగ్ విద్యార్థిని వారం రోజుల క్రితం గద్వాల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నిన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి శంకరోళ్ళ రవికుమార్,ప్రతాప్ రెడ్డి,చిట్యాల లక్ష్మణ్,అశోక్ గౌడ్ తదితర బిజెపి నాయకులు విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సింగ్ చదువుతున్న మహేశ్వరి రోడ్డు ప్రమాదంలో మరణించడం వారి కుటుంబానికి తీరనిలోటు అన్నారు. అతి బీద కుటుంబానికి చెందిన కష్టపడి నర్సింగ్ చదువుతున్న సమయంలో ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమన్నారు. సొంత ఇల్లు కూడా లేని మహేశ్వరి తల్లితండ్రులకు ప్రభుత్వం ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని కొండయ్య, రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మనోధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతి చెందిన మహేశ్వరి కుటుంబానికి కొండయ్య,రవికుమార్ లు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజికవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు: షి టీమ్ పోలీసులు






**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 10 (ప్రజా జ్యోతి):** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనీ సమ్మర్ క్యాంప్ లో ఉన్న విద్యార్థులకు షి టీమ్ పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మహిళలను, చిన్నపిల్లలను వేధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. అందరూ సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని మహిళలను, విద్యార్థులను ఎవరైనా వేధించిన, శారీరకంగా మానసికంగా బాధపెట్టిన ధైర్యంగా షి టీమ్ పోలీసులకు నెంబర్. 8712670398 కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం వేధించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఒకవేల సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీ టీం పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన అభివృద్ధికి ఇందిరా సౌర గిరి జల వికాస పథకం

### - 12,600 కోట్ల రూపాయలతో 6 లక్షల ఎకరాల పోడు భూములకు పథకం వర్తింపు - 2.10 లక్షల చెంచు,గిరిజన రైతులకు మేలు

### - మన్ననూర్‌లో మే 18 తేదీన ముఖ్య మంత్రి చే పథకం ప్రారంభం - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్






**నాగర్ కర్నూల్ మే 10 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)** శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో ఉ ద్యానవన శాఖ , భూగర్భ జల శాఖ, ఐటిడిఏ, డిటిడిఓ అధికారులతో, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఇందిరా సౌరగిరి జల వికాసం పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మన్ననూరులో ప్రవేశపెట్టనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకంనకు సంబంధించి చేపట్టవలసిన పను లను అధికా రులకు వివరించారు. గిరిజన ప్రజల వ్యవసాయ భూములకు నీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించి వారి భూములలో ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు.%=వాఖీ=% పట్టా ఉన్న పోడు భూములు వర్షాధారం ద్వారానే సాగు చేస్తుండడం వలన గిరిజనులు అభివృద్ధికి నోచుకోవడం లేదని , ప్రభుత్వం అట్టి పోడుభూములకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యం తో బోరు బావులను త్రవ్వించి,సౌర విద్యుత్ సౌకర్యం కల్పించి, ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు ,వంటి పనులను ఈ పథకం ద్వారా గిరిజన రైతాంగానికి మేలు చేస్తాయని వివరించారు.తక్షణమే భూగర్భ జల అధికారులు తమ బృందాలతో గ్రౌండ్ వాటర్ సర్వే జరిపి బోర్ బావులను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఉ ద్యానవన శాఖ అధికారులు రైతులకు కావలసిన పండ్ల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్ , అవగాడ్రో, నిమ్మ, మామిడి వెదురు మొక్కలను సిద్ధం చేసుకోవాలని,డ్రిప్ పైపులను, స్పింకర్లను సరిపడినన్ని అందుబాటులో ఉ ంచుకోవాలని ఆదేశించారు. అనంతరం మన్ననూరులోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో హెలిపాడ్ స్థలాన్ని జిల్లా ఎస్ పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ,డీఎఫ్ఓ రోహిత్ గోపిడి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి పరిశీలించారు.మన్ననూరులో పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం మే 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు, అందుకు చర్యలను యుద్ధ ప్రాతిపదికన 24 గంటల పాటు సంబంధిత శాఖల బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలోనీ పోడు భూములను %ఐఖీ% రోహిత్ గోపిడి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పోడు భూముల ను పరిశీలించారు.భూగర్భ శాఖ అధికారులు బోర్ వేయడానికి గల ప్రాంతాలను గుర్తించే పనులు చేపట్టగా కలెక్టర్ పరిశీలించారు.మాచారం లో ముఖ్య మంత్రి సభ నిర్వహించడానికి గల ప్రాంతాలను జిల్లా ఎస్పీ, డి ఎఫ్ ఓ లతో పరిశీలించారు.ఈ సమీక్షా సమావేశంలో అచ్చంపేట ఆర్ డి వో మాధవి, గ్రౌండ్ వాటర్ ఎడి దివ్య జ్యోతి, డి టి డి వో ఫిరంగి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం, జగన్, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, మిషన్ భగీరథ డీఈ ఈ ఇంట్రా హేమలత అధికారి జాఫర్, ఆర్ అండ్ బి డి ఈ జలంధర్,అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర ,ఎంపీడీవో , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ సైన్యానికి అండగా 140 కోట్ల భారతీయులు



**బిజెపి నాయకులు, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారీ**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 10, ప్రజా జ్యోతి :** దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో ప్రభుత్వానికి భారత దేశ సైన్యానికి 140 కోట్ల భారతీయులు అండగా ఉన్నారని బీజేపీ నాయకులు, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారీ అన్నారు. శనివారం హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ లో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన బిజెపి సంస్థాగత నిర్మాణంలో భాగంగా మండల,డివిజన్ కమిటీలను పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేయడంలో భాగంగా "సంఘటన, సంరచన సమావేశం" జిల్లా పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులతో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా ఎన్నికల అధికారి పెదోళ్ళ గంగా రెడ్డి, బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, రాష్ట్ర నాయకులు డా పగడాల కాళి ప్రసాద్, చాడ శ్రీనివాస్ రెడ్డి, డా పెసరు విజయచందర్ రెడ్డి, డా సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, జిల్లా నాయకులు కూతురు రాజు, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. బిజెపి పార్టీ బూత్ స్థాయి నుండి పటిష్టం చేయాలి. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతు జాతీయ పార్టీ నూతనంగా ఇచ్చిన ఆదేశాలు మరియు నియమాల ప్రకారం ప్రతి పోలింగ్ బూత్ స్థాయి సంస్థాగత కమిటీలను ఏర్పాటు చేసి బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి అని, ఈరోజున పార్టీకి మంచి అవకాశం ఉంది అని ప్రజలందరు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని దానిని ఓట్ల రూపంలోకి మార్చుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని పేర్కొన్నారు. ప్రజలకు రైతుబంధు రాలేదు, రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు, ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వడం లేదని అన్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూములిచ్చిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి



**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**




**వరంగల్ బ్యూరో, మే10(ప్రజాజ్యోతి) :** ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందించిన రైతులకు నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో భూముల అందజేసిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు పురోగతి, దామెర చెరువు సుందరీకరణ, పైడిపల్లి లో స్పోర్ట్ సిటీ ఏర్పాటు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్లోని నాయుడు పెట్రోల్ పంప్ నుండి ఏనుమాముల మార్కెట్ వరకు వయా తిమ్మాపూర్ 13 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి రైతులు అందించిన భూములకు ఇంకను పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని ఖిలా వరంగల్, ఉర్సు, ఏనుమాముల ప్రాంత రైతులకు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో దామెర చెరువును సుందరీకరణ, అభివృద్ధి చేయనున్న దృష్ట్యా చెరువును ఇరిగేషన్ శాఖ నుండి కుడాకు బదలాయింపుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పైడిపల్లిలో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేయుటకు గాను ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కూడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు మోహన్ దాస్, తహశీల్దార్లు, సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా అబద్దాలు ప్రచారం

- ప్రజా సంక్షేమ అభివృద్ధి, పథకాలను ప్రజలకు చేర వేయడంలో సోషల్ మీడియా సమన్వయ కర్తలదే ముఖ్య పాత్ర
- కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలి
- కడియం కుటుంబం వెన్నంటే ఉండి నిస్వార్థంగా పని చేస్తున్న సోషల్ మీడియా వారియర్స్ కి ధన్యవాదాలు
- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందిజ
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





**స్టేషన్ ఘనపూర్, మే 10 (ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య హాజరయ్యారు. అత్యంత వేగంగా సమాచార సేకరణకు సోషల్ మీడియా ఆయుధంగా మారిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, టీపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నే సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..** ప్రస్తుతం వార్త ప్రసార సాధనాలతో అవసరం లేకుండా ప్రపంచంలో ఎక్కడ ఎం జరిగిన సోషల్ మీడియా ద్వారా క్షణాలలో తెలిసిపోతుందని అన్నారు. అందుకే సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైన సాధనంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం యువత సోషల్ మీడియాకు అడిక్ట్ అయిపోయారని అన్నారు. రాజకీయ రంగంలో సైతం సోషల్ మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. అందుకే కొన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియాపై వందల కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకొని విదేశాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యాలను ప్రచారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సైతం సోషల్ మీడియా ను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే నేడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మెదటి సారిగా నిర్వహించినట్లు వెల్లడించారు. సోషల్ మీడియా వారియర్స్ ను స్థానిక మండల, గ్రామ నాయకులు కలుపుకొని వెళ్లాలని, వారిని ప్రోత్సాహించాలని సూచించారు. స్థానిక నాయకత్వం వారికి అండగా నిలవాలని తెలిపారు. సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్ విభాగలలో ఆక్టివ్గా పని చేసే వారికీ ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే ఎజెండాగా ముందుకు వెళదామని పిలుపునిచ్చారు.

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..** కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం సోషల్ మీడియా సమన్వయకర్తలదే ముఖ్య పాత్ర ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ ఫేస్ బుక్, ఎక్స్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా మధ్య మాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయడం తో పాటు ప్రతిపక్షాల ద్వారా కలిగిన, కలుగుతున్న కష్టాలను, నష్టాలను వివరించాలన్నారు.

ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. తన 30ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు సేవలందిస్తూ మచ్చలేని నాయకుడిగా పేరున్న కడియం శ్రీహరి పై అసూయతో కొందరు పని లేని వ్యక్తులు అసత్యాలు ప్రచారాలు చేయాలని చూస్తున్నారు. కానీ వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

15 ఏళ్లుగా మా కడియం కుటుంబం వెన్నంటే ఉండి నిస్వార్థంగా పని చేస్తున్న సోషల్ మీడియా వారియర్స్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధే కడియం శ్రీహరి ధ్యేయం అన్నారు. రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలియజేసారు. కడియం శ్రీహరి కుటుంబ సభ్యుల గురించి ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్, యువజన కాంగ్రెస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారద

- కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఐకెపి సంఘాలకు సూచనలు



**వర్ధన్నపేట మే 10 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట మండలం ల్యాబర్తి, నల్లబెల్లి గ్రామాల భూభారతి సదస్సులకు శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ అన్నారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తహసీల్దార్ విజయసారధి, రెవెన్యూ అధికారులు. పాల్గొన్నారు. అనంతరం ల్యాబర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజరు సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు...

## అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం

- అర్ధరాత్రి 3 గంటలకు కాంటాలు
- మామూలు ఇస్తేనే కాంటాలు పెడుతున్న హమాలీలు
- నిమ్మకు నీరత్తనట్టు వ్యవహరిస్తున్న ఐకెపి సంఘాలు



**వర్ధన్నపేట, మే 10 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద మార్కెట్ యార్డు లో అకాల వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం. సకాలంలో ధాన్యం కాంటాలు కాక అన్నదాతలు అకాల వర్షాలకు తడిసి మొలకాలలు వస్తున్నాయని అన్న దాతలు ఆందోళన చెందుతున్నారు. రోజులవారిగా వర్షాలు పడటం వలన. వరి ధాన్యం కుప్పను తిరగబోసి ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. వరి పండించిన దాని కంటే అమ్ముకోవడానికి ఇబ్బందులకు గురి వుతున్నామని అన్నారు. ఒక దిక్కు వర్షాలతో తడుస్తున్న వరి ధాన్యం. ఇంకో దిక్కు హమాలీల కొరత ఐకెపి కేంద్రాలలో ఐడ రైతుల దగ్గర.మామూలు తీసుకుంటూ. అర్ధరాత్రి 3 గంటలకు ఒక సీరియల్ అనేది లేకుండా కాంటాలు పెడుతున్నారని అన్నదాతలు వాపోయారు. మార్కెట్ యార్డులో బార్ధన్ బేళ్లు లారీలు రావడం వలన నియోజకవర్గానికి మొత్తం ఇక్కడి నుండే బార్ధన్ తీసుకుపోవడానికి లారీలు ట్రాక్టర్లకు లోడింగ్ వెయ్యడం. లారీలను బార్ధన్ అన్లోడ్ చేయడం వలన. వరి ధాన్యం కాంటాలు నత్త నడక నడుస్తున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి ధాన్యం కాంటాలు పెట్టే హమాలీలు సపరేట్గా ఉండాలని రైతులు ఎన్నిసార్లు ఐకెపి సంఘాలకు మార్కెట్ కార్యదర్శి కి విన్నవించిన నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని రైతులు అన్నారు. తడిసిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నదాతలు డిమాండ్ చేశారు. లేదంటే రోడ్ ఎక్కి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఐకేపీ సంఘాలు ఇష్ట రీతిగా కాంటలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వరి ధాన్యం కాంటాలు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని రైతుల కోరారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల



**పరకాల, మే 10, ప్రజా జ్యోతి :** పరకాల పట్టణం జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కాట్మండీ శ్రీనివాస్ ఏకైక పుత్రిక సంయుక్త- భరత్ ల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోర్తాల చంద్రరావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వంచనగిరి వీరేశం, రేగొండ మండల అధ్యక్షులు తిరుపతి, నాయకులు డాక్టర్ మోటె చిరంజీవి, కె. ఎన్ రావు, హింగే భాస్కర్, రమేష్, శ్రీనివాస్, రాజేశ్వరరావు, బాపూరావు, చందర్ రావు, స్థానిక నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యబాషను తీర్మానించి ఆమోదించిన "ఊకల్ గ్రామ ప్రజలు"

- గ్రామ ప్రజలను అభినందించిన ధరవాత్ సాంబనాయక్





**సంగెం, గీసుగొండ, మే 10 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ఊకల్ గ్రామ పంచాయతీ ఆవరణంలో పన్నెండు జాతులకు చెందిన ఆర్యబాషను ఊకల్ గ్రామానికి చెందిన ప్రజలు పదాలను తీర్మానం చేసి ఆమోదించారు. అనంతరం ఊకల్ గ్రామ ప్రజలను లంబాడి బాష లిపి వైటర్ ధరవాత్ సాంబ నాయక్ అభినందించారు. ఈ సందర్బంగా సాంబనాయక్ మాట్లాడుతూ..ఆర్యను ఇండన్ గ్రీకు బాషను ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలోని రాష్ట్రాలలోని వివిధ గ్రామపంచాయితిలలొ బాషను తీర్మానము చేసి ఆమోదించాలని సాంబనాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో రాంపిసా, రాంబాబు,డోలె శ్రీనివాస్,అంగేరిక కృష్ణమూర్తి, వేంకటేశ్వర్లు, హన్మాంతరావు, రాజేష్వర్ రావు,శ్రీనివాస్, రాజీర్, గాదె రాజు, గోపాల్, రామరావు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికున్ని పరామర్శించిన బాల్నె వెంకట మల్లయ్య





**స్టేషన్ ఘనపూర్, మే 10 (ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి అశోక్ తండ్రి వీరయ్య రోజువారి వృత్తిలో భాగంగా మే 09 శుక్రవారం ఉదయం 9 గంటలకు తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకు జారి కింద పడిపోయాడు. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్కు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య , వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పక్కటెముకలు విరిగాయని నడుముకు బలమైన గాయాలు తగిలిన తగిలాయని వీరిని వరంగల్ లేదా హైదరాబాదుకు తీసుకువెళ్ళమని డాక్టర్ సూచించారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తాళ్లపెల్లి అశోక్ కు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. అలాగే ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే అందరికీ అందించి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరారు. పెండింగ్ లో ఉన్న తాటి కార్పొరేషన్ నుండి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం అందించాలని జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజికేఎస్, జిల్లా నాయకులు నామాల శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు మాచర్ల రఘురాములు, గట్టు రమేష్, టిసిఎస్ అధ్యక్షులు బత్తిని శ్రీను, తాళ్లపల్లి బాబు, తాళ్లపల్లి నర్సయ్య, తాళ్లపల్లి నరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశానికే ఆయువు పట్టు

- గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడంలో కలిసి కట్టుగా ఉండాలి
- గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో యువతకు దిశ నిర్దేశం చేసిన రాజేష్ నాయక్



**కోడకండ్ల రూరల్, మే 10 (ప్రజా జ్యోతి) :** మండలంలోని బోడోనికుంట తండా గ్రామంలో నూతన గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులును రాజేష్ నాయక్ ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ల అదేనుసారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతూ రవి నాయక్ , ఉపాధ్యక్షుడు ధరావత్ నిమా నాయక్ ల ఆధ్వర్యంలో శనివారం పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్ సమక్షంలో బోడోనీకుంట తండా గ్రామ యూత్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బానోతూ సురేష్ నాయక్,ఉపాధ్యక్షుడు బానోతూ మనీరామ్ నాయక్, ధరావత్ రామోజీ నాయక్ లను ఎన్నుకొనగా ప్రధాన కార్యదర్శులు ధరావత్ రాజేందర్ నాయక్,బానోతూ యాకూబ్ నాయక్,కార్యదర్శులుగా ధరావత్ రాజ్ కుమార్ నాయక్, బానోతూ రవికుమార్ నాయకులతో పాటు సంయుక్త కార్యదర్శిలుగా బానోతూ రాజు నాయక్,బానోతూ ఉపేందర్ నాయక్, దరావత్ మోహన్ నాయక్,భూక్యా రవి నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ... యువత దేశానికే అయువు పట్టు అని అన్నారు. గ్రామ నికి అభివృద్ధి చేసుకోవడంలో యువత ముందుండాలని సూచించారు. ముఖ్యంగా యూత్ కాంగ్రెస్ సభ్యులు గ్రామంలో అందరికి సమాన దృష్టితో చూసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలన్నారు. ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీపై గానీ మన నాయకులపై విషప్రచారం చేస్తే తప్పక ప్రతిఘటించాలన్నారు. త్వరలో వచ్చే స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్ లను తప్పకుండా గెలిపించుకోవాలని సూచించారు. కష్ట పడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందనీ ఈ సందర్భంగా యూత్ నాయకులకు రాజేష్ నాయక్ దిశ నిర్దేశం చేశారు.


## 50 వేల క్వింటాళ్ల ధాన్యం బస్తాల తరలింపు పూర్తి

- తహసిల్దార్ సైదులు - ధాన్యం తరలింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న అధికారులు



**మరిపెడ, మే 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్ష భావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యాన్ని తరలించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ ఆదేశాలతో మరిపెడ మండల పరిధిలోని ఐకెపి,సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యం బస్తాలను తరలించడానికి గత కొద్ది రోజులుగా రెవెన్యూ శాఖ అధికారి మరిపెడ తాసిల్దార్ దొడ్డారపు సైదులు ఆధ్వర్యంలో రోడ్డు ట్రాన్స్ పోర్ట్,పోలీస్ అధికారుల సహకారంతో రహదారులపై ఖాళీగా తిరుగుతున్న లారీలు,ట్రాక్టర్లు వంటి వాహనాలను సమీకరించి,ఇప్పటివరకు 50 వేల క్వింటాళ్ల దాన్యం బస్తాలను మిల్లులకు తరలించారు. సన్న ధాన్యాన్ని అభయపాలెం గ్రామంలోని రైస్ మిల్లుకు,దొడ్డు ధాన్యాన్ని తొర్రూరు లోని రైస్ మిల్లుకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా మరిపెడ తాసిల్దార్ సైదులు మాట్లాడుతూ ఇప్పటికే మండల పరిధిలోని సొసైటీ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 16 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి 50వేల క్వింటాళ్ల,లక్ష ఇరువై వేల ధాన్యం బస్తాలను ప్రభుత్వం అనుమతి ఇచ్చిన రైస్ మిల్లులకు తరలించామని,రెండు మూడు రోజుల్లోనే మిగిలిన ధాన్యం తరలింపు పూర్తి చేస్తామని రైతులు సహకరించాలని వర్షాలు వస్తే ధాన్యాన్ని కాపాడుకునేందుకు పట్టాలు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.

## మృతరాలు కుటుంబన్ని పారమర్శించిన మాజీ ఎమ్మెల్యేగండ్ర వెంకటరమణ రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి మే 10 :** గణపురం మండలం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య కుమార్తె కీ.శే. మాల పూజిత గుండెపోటుతో మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి వెంట మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి, జన్నయ్య,మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య,మామిండ్ల సాంబయ్య,మల్లికార్జున్,యూత్ నాయకులు గాజర్ల చింటూ, హఫీజ్, వాజీద్, చక్రి, అభి తదితరులు ఉన్నారు.

## రావులపల్లి అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు ఇంద్రసేనారెడ్డి

### రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి, మే 10,(ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పోటీ అభ్యర్థి కేతిరెడ్డి విజయసేనారెడ్డి 34వ వర్ధంతి వేడుకలు ఆయన సతీమణి కేతిరెడ్డి సుజనా రెడ్డి కూతుర్లు, కుమార్తెలు అడ్ల శ్రీదేవి, నల్ల శ్రీలక్ష్మి సూచనలతో పోలేపాక రామచంద్రు ఆధ్వర్యంలో శనివారం రావులపల్లి గ్రామంలో





ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజయసేనారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయినప్పటికీ విజయసేనారెడ్డి ఈ గ్రామానికి మంచినీటి సౌకర్యం రోడ్లు, రోడ్లు, ఎస్సీ కాలనీలో 150 ఇండ్లను నిర్మించి ఘనత ఇంద్రసేనారెడ్డిది అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకుంట్ల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి చింతకుంట్ల బాబు, నన్నే బోయిన సుధాకర్, భూతం లింగయ్య, చింతకుంట్ల నగేష్, వీరన్న, ఐత వెంకన్న, లింగయ్య, రామ్మూర్తి,రవి, చింతకుంట్ల చింతయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విజయసేనారెడ్డి అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైనికా.. విజయోస్తు

### సైన్యానికి పెరుగుతున్న సంఘీభావం
### భారత సైన్యానికి పద్ధతిగా తుంగతుర్తిలో సంఘీభావ ర్యాలీ

తుంగతుర్తి, మే 10,(ప్రజా జ్యోతి):

భారత్ - పాకిస్థాన్ మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా భారత సైన్యానికి సంఘీభావం పెరుగుతున్నది. భారత్ సైన్యానికి మద్దతుగా 'జై జవాన్.. జై భారత్' అంటూ ర్యాలీలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నిర్వహించి దేశభక్తిని చాటుకుంటున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాక్ పై ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా శనివారం జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు జాతీయ జెండాలను చేతబూని భారత్ మాతాకు జై, వీరమరణం పొందిన జవాన్లకు జోహార్లంటూ, పాకిస్తాన్ ఉగ్రవాదం నశించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. పాక్ పై పోరాడుతున్న భారత్ సైన్యానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, పెద్దబోయిన అజయ్, పాలవరపు సంతోష్, కాసం మల్లయ్య, పులిపంపుల సైదులు గౌడ్, గాజుల మహేందర్, కటకం వెంకటేశ్వర్లు, లాకవత్ యాకు నాయక్, ఎనగందుల గిరి, గోపగాని శ్రీను, గోపగాని వెంకన్న, పోలేపల్లి అశోక్, నల్లబెల్లి వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, లాలు, నాగరాజు, అక్కెనపల్లి నరేష్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

కోదాడ టౌన్, మే 10 (ప్రజా జ్యోతి):

పేదల ఆకలి తీర్చేందుకు స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న అన్నదానానికి





దాతలు సహకరించడం అభినందనీయమని ట్రస్టు ఉపాధ్యక్షులు యాద సుధాకర్ అన్నారు.

శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో శని త్రయోదశి సందర్భంగా చీదెళ్ల కృష్ణమూర్తి, వెంకట సుబ్బారత్నమ్మ ల కుమారులు సాంబశివరావు, సురేష్, సతీష్ ల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆదుకోవడంలో మానసిక సంతృప్తి ఉంటుందని పేదల ఆకలి తీర్చేందుకు దాతలు చొరవ తీసుకొని ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నదానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో చారు గండ్ల రాజశేఖర్, పందిరి సత్యనారాయణ, రాయపూడి వెంకటనారాయణ, యాద సుధాకర్, వెంపటి వెంకటనారాయణ, పత్తి నరేందర్, సాయి, కొత్తూరు శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, పైడిమర్రి సుధాకర్, స్వాతి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటారు...పెరిగాక నరికారు..!!!

నిడమనూరు,మే10, (ప్రజాజ్యోతి):

మొక్కలు నాటారు...పెరిగాక నరికివేసిన సంఘటన నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం పార్వతీపురం శివారులో చోటుచేసుకున్న హృదయ విదారక ఘటన ఇది. ఒకవైపు పచ్చదనం పెంపొందించాలని ప్రభుత్వం కోట్ల



రూపాయలు వెచ్చిస్తుంటే, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం ఆ ప్రయత్నాలను నీరుగారుస్తుంది. నల్లగొండ జిల్లా నిడమానూరు నుంచి పార్వతీపురం-మార్లగడ్డక్యాంపు రోడ్డు శివారులోని ప్రధాన రహదారి వెంట హరితహారం పథకం కింద ఎంతో ఆర్భాటంగా వేలాది మొక్కలు నాటారు. అయితే, ఈ చెట్లు వేసవికాలంలో ఎనిమిదేళ్లుగా రోడ్డు వెంట ప్రయాణిస్తున్న వాహనదారులకు, ప్రయాణికులకు చాలా చల్లదనాన్ని ఇచ్చేవి. ఈ ప్రాంతంలో రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులు అలసిపోయిన కాసేపు సేదతీరడానికి ,కుర్చోడానికి కల్వర్టు ఉండేది. ప్రయాణికులకు నీడనిచ్చే చెట్లలను నరికివేయడం సమంజసం కాదన్నారు. ఇలా వాటిని సంరక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కనీసం నీరు కూడా అందించకపోవడంతో చాలా మొక్కలు ఎండిపోయాయి. ఇంతటితో ఆగకుండా, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ఈ మొక్కల పెంపక కార్యక్రమంలో మరో విస్మయకరమైన విషయం చోటుచేసుకుంది. రహదారి వెంట ఉన్న విద్యుత్ స్తంభాల కింద ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటడం జరిగింది. విద్యుత్ లైన్ల కింద పెరిగే చెట్లు భవిష్యత్తులో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తాయనే ప్రాథమిక అవగాహన కూడా లేకుండా అధికారులు వ్యవహరించారు. ఫలితంగా, ఇప్పుడు ఆ మొక్కలు కాస్త ఎదిగిన తర్వాత విద్యుత్ శాఖ సిబ్బంది వాటిని నరికి వేస్తున్నారు.

**ప్రభుత్వ అధికారుల సమన్వయలోపంతోనే చెట్లు నరికివేత :**

ప్రభుత్వ అధికారుల సమన్వయ లోపం, ముందుచూపు లేకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కళ్లెదుటే ప్రజాధనం వృథా అవుతుంటే సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ అధికారులు మొక్కల పెంపకం విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. నాటిన మొక్కలకు కనీస రక్షణ కూడా



కరువైంది. మండే ఎండల్లో ఆ మొక్కలు తల్లడిల్లుతుంటే వాటిని నీటితో కాపాడాల్సిన అధికారులు అసలు పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మొత్తానికి, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనం వృథా కావడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు జరుగుతున్న ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా రోడ్డు వెంట ఉన్న చెట్లు మొక్కలను ఎండిపోకుండా, వాటిని నరికేయకుండా రక్షించడానికి అధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

హుజూర్ నగర్ మే 10 ( ప్రజా జ్యోతి)

ఈనెల 13 న కోదాడ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ఎల్ఐసి బిల్డింగ్స్



లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో మహాసభల కరపత్రాలు విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు పాలకులు మారినా జెండాలు అజెండాలు మారినా బీసీ బ్రతుకులు మాత్రం మారలేదని, ప్రతి ఎన్నికల్లో నూ ప్రతి రాజకీయ పార్టీ బీసీలను ఉద్ధరిస్తామని బీసీల ఎస్సీల ఎస్సీల మైనారిటీల ఉద్ధరణే లక్ష్యమని ఊకదపుడు ఉపన్యాసాలు చెబుతుంటారని తీరా ఎన్నికల్లో లబ్ధి పొందిన అనంతరం బీసీల ఊసే ఉండటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణలో అధికారులు ఉన్న ఒక రాజకీయ పార్టీ బీసీ యువతకు స్వయ ఉపాధి అందిస్తామని ఇంటర్వ్యూ నిర్వహించి ఐదు లక్షల మందికి మొండి చేయి చూపారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రాజీవ్ యువ వికాసం పేరుతోటి దరఖాస్తుల స్వీకరిస్తున్నది కానీ అనేక కొర్రీలు పెట్టి అసలు పథకానికి అర్థం లేకుండా చేస్తున్నారని ఇదంతా బీసీలను మోసం చేయడమేనని ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,బీసీ హక్కుల సాధన సమితి నాయకులు యల్లావుల రమేష్ రైతు సంఘం నాయకులు జక్కుల రమేష్ విద్యార్థి సంఘం నాయకులు కొమ్రరాజు వెంకట్, కందుల వెంకటేశ్వర్లు స్టాలిన్ జడ వెంకన్న జక్కుల శ్రీను సోమ గాని కృష్ణ బత్తిని మల్లయ్య జక్కుల రమణ సుందరయ్య పాల్గొన్నారు.

# నెల్లికల్ లిఫ్ట్ భూ సేకరణ పూర్తయింది... ఇక పనులు వేగవంతం చేయాలి...!

### మిర్యాలగూడ నియోజకవర్గంలో భూసేకరణ పూర్తి చేయండి
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
### ఎమ్మెల్యే లు బి ఎల్ ఆర్, కుందూరు జయవీర్ లతో కలిసి సమీక్షా సమావేశం

మిర్యాలగూడ, మే 10,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ లతో కలిసి ఎత్తిపోతల




పథకాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కింద భూసేకరణ పూర్తయినందున తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని ఇరిగేషన్ అధికారులనుఆదేశించారు. నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పిఎన్ పూర్తయినందున బిల్లుల చెల్లింపును , తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. భూసేకరణ పేపర్ నోటిఫికేషన్ ఇదివరకే జారీ చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించిన చెల్లింపులు చేయాల్సి ఉన్నందున వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ ఛార్జీలపై సైతం ఈ సమీక్ష సందర్భంగా సమీక్షించి సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. నిడమనూరు చెరువుకు నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ నుండి నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నిడమనూరు ట్యాంకుకు ఓటి ద్వారా నీళ్లు నింపేందుకు ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి దున్నపోతుల గండి,బొత్తలపాలెం, వీర్లపాలెం లిఫ్ట్ ల కోసం భూసేకరణ తో



పాటు, రెండు లిఫ్టులకు ఇది వరకే ఎంజాయ్మెంట్ సర్వే పూర్తయినందున తదుపరి ప్రక్రియపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన లిఫ్ట్ ఇరిగేషన్ ల భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు బి ఎల్ ఆర్ , జయవీర్ రెడ్డిలు మాట్లాడుతూ తమ తమ నియోజకవర్గాలలో పెండింగ్లో ఉన్న ఎత్తిపోతల పథకాల పనులను, భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, వీలైనంత తొందరలో పథకాలను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్.ఈ మల్లికార్జున్, ఈ ఈ కరుణాకర్, డిఈ కేశవ్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

పెన్ పహాడ్ మండలం మే 10 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి నూతన దేవాలయ నిర్మాణం కొరకు గ్రామంలోని మహిళలు జల బిందెలతో డిజె సౌండ్ లతో పురవీధులలో అయ్యప్ప స్వామి చిత్రపటంతో ఊరేగింపులతో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి భక్తులు భక్తిశ్రద్ధలతో పూలమాలలతో అయ్యప్ప స్వామి కీర్తనలు పాడుకుంటూ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. కేరళ రాష్ట్రానికి చెందిన రవి గురుస్వామి బృందం వేదమంత్రాలతో అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జల బిందెలతో మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## మృతిరాలి కుటుంబానికి కాంగ్రెస్ నేతలు పరామర్శ..

నాంపల్లి,మే,10(ప్రజాజ్యోతి): మండలంలోని స్వాముల వారి లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నూనె వెంకటయ్య మాతృమూర్తి మృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. కుటుబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు



ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతాల కొండల్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం

మునుగోడు, మే 10(ప్రజా జ్యోతి న్యూస్):

మండల కేంద్రంలో కేంద్రంలో నీ ఎస్సీ కాలనీకి చెందిన, బొజ్జ గాంధీ భార్య సైదమ్మ కొన్ని సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధి తో



బాధపడి మరణించడం జరిగింది బాధితురాలు కుటుంబానికి ఎమ్మెల్యే స్ఫూర్తి తో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న ఒకటవ వార్డు నెంబర్ పందుల నరసింహ కుర్మా ముత్యాలు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పివి రావు ఆశయాలను సాధించాలి

### ఘనంగా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు జయంతి

కోదాడ టౌన్, మే 10 (ప్రజా జ్యోతి):

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు 73వ జయంతి ని కోదాడలో ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సాలె రామారావు ఆధ్వర్యంలో పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



మాలల ఐక్యత,అభివృద్ధి కోసం పి వి రావు తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య, రాష్ట్ర మహిళ నాయకురాలు సప్పిడి సావిత్రి, జిల్లా నాయకులు తుమ్మల రాంబాబు, పాలడుగు రాజు, పోతుల ఇందిరా, సప్పిడి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## యదుళ్ళ సత్యనారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

నిడమనూరు, మే10,(ప్రజాజ్యోతి):

మండలంలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యదుళ్ళ నర్సిరెడ్డి కుమారుడు యదుళ్ళ సత్యనారాయణ రెడ్డి(రిటైర్డ్ ఆర్ అండ్ బి ఈఈ) అనారోగ్యంతో గత కొద్దిరోజులుగా మరణించాడు. శనివారం నిడమానూరు మండలంలోని రాజన్నగూడెం వారి నివాసంలో ఆయన చిత్ర పటానికి



నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యనారాయణరెడ్డి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ముంగిశివ మారయ్య,మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి, మజ్జిగపుదయాకర్ రెడ్డి, ఉమ్మడి వల్లభ్ రెడ్డి,మట్టా రెడ్డి,యదుళ్ల రమణా రెడ్డి,యదుళ్ల సోమిరెడ్డి, దేవి రెడ్డి నాగిరెడ్డి,కొండా శ్రీనివాస్ రెడ్డి, పోలే రవి, బత్తుల అశోక్,కాట్నంరవి,ఎదుళ్ల నరేందర్ రెడ్డి,కసిరెడ్డి నరేందర్ రెడ్డి,మోసాల శ్రీను, కొండల్,జంగిలి నర్సయ్య,మల్లయ్య,గ్రామస్థులు ,తదితరులు, పాల్గొన్నారు.



## వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మండల విద్యా శాఖ అధికారి ఆంజనేయులు




**రెంజల్, మే 10(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం 8 నుండి 14 సంవత్సరాల మండల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని రెంజల్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాన్ని రెంజల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సద్వినిగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ శిబిరం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందని తెలియజేశారు. ఉత్సాహవంతులైనటువంటి విద్యార్థిని విద్యార్థులు ఉదయం ఉన్నత పాఠశాలకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రెంజల్ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు అరుణ్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి ,బాలకృష్ణ మరియు వివిధ గ్రామాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతి సౌకర్యాలు తూకం సరిగా వేయాలి





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10.** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతి సౌకర్యాలు కల్పించాలని, తూకం సరిగా వేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. శనివారం లింగంపేట్ మండలం కోమటిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, టార్పాలిన్, తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. భూ భారతి డెస్క్ వర్క్ నిర్వహించాలి. అదనపు కలెక్టర్ భూ భారతి సర్వే కు సంబంధించిన డెస్క్ వర్క్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. లింగంపేట్ మండలం పోతాయిపల్లి, నల్లమడుగు గ్రామాల్లో డెస్క్ వర్క్ లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో 2 లక్షల 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసాం

### – జిల్లా సహకార అధికారి రామ్మోహన్





**నాగిరెడ్డిపేట్,మే10(ప్రజాజ్యోతి):** జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యం ఉందని ఇప్పటివరకు 2 లక్షల 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ తెలిపారు.శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద సొసైటీ పరిధిలోని వాడి, చినూర్, నాగిరెడ్డిపేట్, మాల్తుమ్మెద, గోలిలింగాల, లింగంపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల ద్వారా 2 లక్షల ఆరు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం,ఐకేపీ ద్వారా 74 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని ఆయన తెలిపారు.అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో తూకం వేసిన బస్తాలను టార్పలిన్లతో కప్పివుంచి,వెంటనే మిల్లులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఈఓ సందీప్ కు ఆదేశించారు.అలాగే ట్యాబ్ ఎంట్రీ ని కూడా త్వరిగతిన పూర్తి చేసి రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని సెంటర్ ఇన్చార్జ్ లకు,ట్యాబ్ ఆపరేటర్లకు ఆదేశించారు.ఆయన వెంట మానిటరింగ్ అధికారి నర్సింలు, సొసైటీ సీఈఓ సందీప్,సెంటర్ ఇంచార్జులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక స్వేచ్ఛను కాలరాస్తున్న ఏపీ ప్రభుత్వం

### – ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 10.** ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేలా వారధిగా పనిచేస్తున్న పత్రికల పట్ల ఏపీ ప్రభుత్వం రాజకీయ కారణాలతో సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసులు సోదాలు జరపడం సమంజసం కాదని బాన్సువాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు, అధికారుల అవినీతిని వెలికితీస్తున్న జర్నలిస్టులపై ప్రభుత్వాలు దాడులు చేసి అణిచివేస్తే సహించేది లేదని, జర్నలిస్టులు ఏకమై తమ గొంతును వినిపిస్తామన్నారు.

## బీర్కూరులో అనుమానితులు



**బీర్కూరు ప్రజా జ్యోతి మే 10.** బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం రోజు ముగ్గురు వ్యక్తులు అనుమాస్పదంగా తిరగడంతో స్థానికులు బీర్కూర్ పోలీస్లకు సమాచారం అందించి పోలీస్ లకు అప్పగించారు.ముగ్గురు వ్యక్తులు ఉదయం నుండి ఇంటింటికి తిరుగుతూ బలవంతంగా డబ్బులు అడుగుతుండడంతో అనుమానం వచ్చిన యువకులు విచారించగ పొంతన లేని సమాధానం చెప్పడంతో, నకిలీ ఆధార్ కార్డులు కలిగి ఉండడంతో యువకులు వాళ్లకు పోలీస్ లకు అప్పగించారు



## ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం

### చేగుంటలో బాలికల కౌన్సిలింగ్ ద్వారా 16న ఎంపిక

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 10** గిరిజన సంక్షేమ గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ గంగారం నాయక్ మెదక్ రీజినల్ పరిధిలోని కామారెడ్డి జిల్లాలో గల గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 2025 2026 విద్యాసంవత్సరానికి గురుకుల అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించినట్లు ఆ సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ గంగారం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. హన్మాజీపేట్ కోణాపూర్ కళాశాలలో ఎంపీసీ 40సీట్లు, బై పిసి లో 40సీట్లు గ్రూపులలో ఖా ళీలున్నాయని ఉన్నాయన్నారు. మే 16న చేగుంటలో బాలికలకు జూనియర్ కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు ఆసక్తిగల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ కేంద్రానికి చేరుకోవాలని సూచించారు మెరిట్ ఆదనంగానే విద్యార్థులను మెరిట్ ఆధారంగానే సెలెక్ట్ చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ సి బంగారం నాయక్ ప్రిన్సిపల్ శ్యామాల దేవి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు





**మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 10.** మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ లో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో జరుగుచున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు శనివారం ఉదయం సేవా కాలం ప్రబోధ కి శాంతి పాఠం ద్వారా తోరణ పూజలు చచుస్థానార్చన, మూల మంత్ర హవనములు, నవ కలశ స్నపనం ఉత్సవమూర్తులకు పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేక కార్యక్రమం, పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ మొదలగు కార్యక్రమంలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ శనిగారం కమలాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఈవో శ్రీధర్ రావు, వేద పండితులు, అర్చకులు, డైరెక్టర్లు లక్ష్మీరాజం, ఆంజనేయులు, బాల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, సిబ్బంది, వివిధ గ్రామాలలో నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**మాచారెడ్డి ప్రజా జ్యోతి మే 10** మాచారెడ్డి మండల కేంద్రంలో చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు మే 5న ప్రారంభమయ్యాయి ఉత్సవాలు సందర్భంగా గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపిన వివరాలు ప్రకారం మే 11 జయంతి మే 12న కళ్యాణోత్సవం జరిగిండగా బ్రహ్మోత్సవాలు భాగంగా పూర్ణాహుతి రథోత్సవం ఘనంగా జరిగింది అలాగే మే 13న ఊరేగింపు భక్తులని ఆకట్టునుంది ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం ఉన్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు ఈ ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించు అందించడంతోపాటు సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించుచున్నాయి ఈ కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు స్థానిక అధికారులు విస్తృత ఏర్పాటు చేశారు ఈ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం ఉత్సవాలకు పాల్గొని ఆశీస్సులు పొందేందుకు ఆసక్తి చెబుతున్నారు

## పాలీ సెట్ విద్యార్థులకు అభినంద పత్రం అందజేత




**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 10:** కామారెడ్డి తెలంగాణ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కోచింగ్ ముగింపు కార్యక్రమంలో పాలి సెట్ విద్యార్థులకు అభినంద పత్రం అందజేసినట్లు జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, కామారెడ్డి ఇంచార్జ్ అనిరుద్ లు పాల్గొన్నారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి భారత్ పాకిస్తాన్ మధ్య జరిగినటువంటి యుద్ధంలో మృతి చెందిన జవాన్లను స్మరించుకుంటూ వారి యొక్క ఆత్మ శాంతి చేకూరాలని 5 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను మాట్లాడుతూ పాలీసెట్ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థులు ఈ పాలి సెట్ కోచింగ్ ని సద్వినియోగం చేసుకున్న విద్యార్థులను అభినందించారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్య క్రమానికి సహకరించినటువంటి ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్, రాజు, మోహన్, రాజేందర్, నితిన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలి




**మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 10.** ప్రజలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినిత్యం దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయనీ, మాచారెడ్డి, పాల్వంచ మండల ప్రజలందరూ ఈ దొంగతనాలు జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు వహించాలి అన్నారు. ఆరుబయట నిద్రించవద్దని, ఊర్లలోకి వెళ్ళేటప్పుడు విలువైన ఆభరణాలు వస్తువులు ఇంట్లో ఉంచకుండా చూసుకోవాలని, ఒకవేళ తాళం వేస్తే ఆ తాళం బయటకి కనిపించకుండా ఉండేటట్లు చూడాలని, ఆరు బయట బట్టలు ఆరవేసి ఉండాలని, ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు పోలీసువారికి సమాచారం ఇవ్వవలెను అని తదితర జాగ్రత్తలు వహించాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నాలుగేళ్ల క్రితం మరణించిన వ్యక్తి పేరిట రేషన్ పంపిణీ



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10.** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న రేషన్ పథకం నిజంగా అర్హులకు చేరుతున్నదా? లేదా కొన్ని ముఠాలు మృతుల పేర్లను వాడుతూ రేషన్‌ను దుర్వినియోగం చేస్తున్నాయా? ఈ ప్రశ్నలకు కళ్లెర వేసేలా ఓ సంచలన ఘటన కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలో వెలుగు చూసింది.

ఆరేపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య అనే వృద్ధుడు 2021 సంవత్సరంలో మృతి చెందారు. అయితే ఆయన మరణించినా కూడా ఆయన పేరు రేషన్ కార్డులో కొనసాగుతూ, నాలుగేళ్లుగా ప్రతి నెలా రేషన్ సరఫరా జరుగుతోందన్న ఆరోపణలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. మరణించిన వ్యక్తి పేరు మీద బియ్యం తీసుకోవడమంటే.. ఒక వైపు అర్హులైన పేదలు రేషన్ పొందక నష్టపోతుంటే, మరోవైపు మృతుల పేర్లను వాడుతూ కొంతమంది అనర్హులు ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేస్తున్నారన్న సంకేతాలు వ్యక్తమవుతున్నాయి.

**బాధితురాలి ఆవేదన !**

ఈ ఘటనను వెలుగులోకి తీసుకువచ్చిన జమున అనే మహిళ విలేకరులతో మాట్లాడుతూ “2021లో మా మామ పెంటయ్య చనిపోయారు. ఆయన మృతి గురించి గ్రామంలో అందరికీ తెలుసు అని, సంబంధిత ఆధారాలతో పాటు మరణ ధృవీకరణ పత్రాన్ని కూడా ఇచ్చామని చెప్పారు. అయినా రేషన్ కార్డులో నుంచి పేరు తొలగించకుండా ఆయన పేరిట రేషన్ బియ్యం తీసుకుంటున్నాడు మా మరిది భూమయ్య. అతను తన మొబైల్‌కి వచ్చే ఓటీపీ ద్వారా ప్రతి నెలా రేషన్ తీసుకుంటున్నాడని మేము గుర్తించాం,” అని వివరించారు.

జమున చెబుతున్న వివరాల ప్రకారం, కుటుంబంలో చిచ్చు రేగిన నేపథ్యంలో ఆమె ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. “ఇది కేవలం మా కుటుంబ విషయమే కాదు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడమే. మృతుల పేర్లను వాడుతూ తప్పుడు రేషన్ పంపిణీ జరగడం అన్యాయం,” అని ఆమె తీవ్రంగా విమర్శించారు.

**అధికారుల స్పందన !**

ఈ ఆరోపణలపై స్పందించిన పాల్వంచ తహశీల్దార్ మాట్లాడుతూ, “ఇది ఒక తీవ్రమైన అంశం. మృతుల పేర్లను వాడుతూ ఎవరైనా రేషన్ పొందుతున్నట్లయితే అది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘన. తగిన ఆధారాలతో సంబంధిత వివరాలను మా దృష్టికి వచ్చాయి. మేము దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపడతాం. సంబంధిత , రేషన్ షాప్ డీలర్లతోపాటు గ్రామ పంచాయతీ సిబ్బందిని విచారించనున్నాం,” అని తెలిపారు.

అలాగే ఈ ఘటన వెనుక ఎలాంటి బాగోతం ఉన్నదా? మరణించిన వ్యక్తి పేరును తొలగించకుండా ఎలా కొనసాగించగలిగారు? గ్రామ వాలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది సంబంధిత సమాచారం ఆధారంగా చర్యలు తీసుకున్నారా లేదా? అన్న ప్రశ్నలు ప్రజల్లో పుట్టుకొస్తున్నాయి.

**రేషన్ విధానంలో గోతులు?**

ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ పంపిణీ వ్యవస్థపై అనేక అనుమానాలను జనాల్లో కలిగిస్తోంది. ప్రతి మృతుడి సమాచారాన్ని నిబంధనల ప్రకారం మంజూరు చేసిన ఆధారాలతో సంబంధిత శాఖలు అప్‌డేట్ చేయాలి. అయితే అలా జరగకపోవడం వల్ల అనర్హులు పథకాలను దుర్వినియోగం చేసుకుంటున్నారన్న వాస్తవం తాజాగా మరోసారి రుజువైంది.

రేషన్ పంపిణీలో ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ విధానం ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో మొబైల్ ఓటీపీ ద్వారా ధృవీకరించడం వల్ల భద్రత లోపాలు తలెత్తే అవకాశాలున్నాయనేది నిపుణుల అభిప్రాయం. ఈ వ్యవస్థను మరింత పటిష్టంగా మార్చకపోతే, ఇలాంటి దుర్వినియోగాలు ఇకపై మరిన్ని చోటుచేసుకునే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

**ప్రజాప్రతినిధుల స్పందన లేదెందుకు?**

పాల్వంచ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి వెళ్ళినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక స్పందన లేకపోవడం గమనార్హం. ప్రజలకు నిత్యావసర సరుకులు అందించే రేషన్ వ్యవస్థను బాధ్యతగా చూసుకోవాల్సిన నాయకులు ఇలాంటి అవకతవకలపై స్పందించకపోవడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**అవినీతిపై ప్రభుత్వానికి సవాల్**

రేషన్ కేటాయింపుల్లో ఉన్న గోతులు ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఓ ప్రధాన సవాల్. పేద ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలను ముఠాలు, కుటుంబ రాజకీయాల కోసం వాడుకుంటున్నా తగిన చర్యలు తీసుకోకపోతే ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంది.

ఈ ఘటనపై చర్యలు తీసుకుని, మృతుల పేర్లను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలి. గ్రామ వాలంటీర్లు, ఫెయిర్ షాప్ డీలర్లు, రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించకపోతే, మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశముంది. సంఘటనపై నిష్పక్షపాత విచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రాష్ట్ర వీరశైవ లింగాయత్ బలిజ సంఘం అధ్యక్షుడికి ఆహ్వాన పత్రిక అందజేత

శివ్వంపేట ప్రజాజ్యోతి మే10:
తెలంగాణ రాష్ట్ర వీరశైవ బలిజ సంఘం అధ్యక్షులు,మెదక్ జిల్లా జోగిపేట అడ్వకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్,మాజీ స్కోర్ చైర్మన్,పట్లోళ్ల సంగమేశ్వర్ ను వారి స్వగృహంలో మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.శివకుమార్ గౌడ్



శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.కుటుంబ స్నేహితులైన ఇద్దరు కాసేపు ముచ్చటించడం జరిగింది.ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ పట్లోళ్ల సంగమేశ్వర తో మాట్లాడుతూ శ్రీ గురు పీఠంలో నిర్మించిన నూతన దేవాలయాలలో జూన్ 5వ తేదీన జరగబోయే దత్తాత్రేయ స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని శివకుమార్ గౌడ్, ఆహ్వాన పత్రికను సంగమేశ్వరకు అందజేశారు.కుటుంబ సమేతంగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వీర శైవ లింగాయత్ బలిజ సంఘం 2025 డైరీని సంగమేశ్వర్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాజధాని నగరంలోని రవీంద్రభారతిలో ఇటీవల విడుదల చేసిన విడుదల చేసిన డైరీని శివకుమార్ గౌడ్ కు అందచేసి శాలువాతో ఘనంగా సత్కరించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తప్పకుండా బంధుమిత్రులతో హాజరవుతామని అన్నారు.

## కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న సుగుణ ఫుడ్స్ యాజమాన్యం

### కార్మిక లేబర్ కమిషనర్ కు త్వరలో ఫిర్యాదు చేస్తాం

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 10:
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామ శివారులోని సుగుణ ఫుడ్స్ యాజమాన్యం పూర్తిగా కార్మిక రైతు,వ్యతిరేక,చర్యలకు పాల్పడుతుందని,సుగుణ ఫుడ్స్ డ్రైవర్స్,ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఏ.మల్లేశం శనివారం నాడు సుగుణ ఫుడ్స్ కంపెనీ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆరోపించారు.యాజమాన్యం దగ్గర ఉన్న ఫీడ్ వాహనాలను ఇతర రాష్ట్రాలకు




పంపిస్తుందని ఇక్కడ ఉన్న డ్రైవర్లకు అన్యాయం చేస్తుందని ఆయన అన్నారు.గత మూడు నెలలుగా కార్మికులకు అన్యాయం చేస్తూ ఇక్కడ పనిచేస్తున్న కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన సిఐటియు తరఫున సూటిగా ప్రశ్నించారు.సుగుణ ఫుడ్స్ కంపెనీ యాజమాన్యం వల్ల కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ దగ్గర కన్సల్టేషన్ నడుస్తుందని ఆయన గుర్తు చేశారు.కార్మికులను బదిలీ చేస్తున్న ఆర్డర్లను యాజమాన్యం వెంటనే నిలుపుదల చేసి ఇక్కడ పనిచేస్తున్న వారిని కొనసాగించాలని మల్లేశం డిమాండ్ చేశారు.సుగుణ ఫుడ్స్ యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాల చర్యలు మానుకోకపోతే సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని మల్లేశం స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో మల్లా గౌడ్, సుదర్శన్,యాదగిరి కసిం,ప్రతాప్,పోచయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల విందుగా లంద గంగ, బోనాల సమర్పణ

కొల్చారం (ప్రజాజ్యోతి ) ఆదిశక్తి పరాశక్తి అయిన రేణుక ఎల్లమ్మ దేవికి లంద బోనం,గంగ బోనంతో పాటు కాటమయ్య బోనాలను సమర్పించారు. శనివారం నాడు





మండల కేంద్రంలోని కొల్చారంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఐదో వార్షికోత్సవం పురస్కరించుకొని ఉదయం సిద్దిపేట ఒగ్గు కళాకారులచే గ్రామ పొలిమేరలోని ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి లందలోని ఉన్న అమ్మవారికి ఘటంతో పాటు ఊరేగింపుగా వెళ్లి శ్రీ రేణుక ఎల్లమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ చివరలో ఉన్నటువంటి కోతుల చెరువు వద్దకు గంగబోనాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. ముందుగా కాటమయ్య బోనాన్ని పెద్ద గౌడ్ ఇంటి నుండి ఊరేగింపుగా డోలు చప్పులతో ఆటపాటలతో తీసుకొచ్చి కాటమయ్యకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, దుర్గా గౌడ్, అశోక్ గౌడ్, రామా గౌడ్, శివకుమార్ గౌడ్, వెంకట్ గౌడ్, కృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, ఉపేందర్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గా ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పాప గౌడ్, సుధాకర్ గౌడ్, కిరణ్ గౌడ్ తదితర గౌడ సంఘ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జొన్న రైతులకు తీవ్ర ఇబ్బందులు

### కొనుగోలు కేంద్రాల్లో నత్త నడక, కనీస సౌకర్యాల లేవు
### వర్షాల మధ్య పంట కాపాడుకుంటూ రైతుల గుండెల్లో వేదన

నారాయణఖేడ్, మే 10(ప్రజాజ్యోతి):
మనూర్ మండలంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రం రైతులకు మరింత ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. వర్షాలు పడుతున్న ఈ కాలంలో రైతులు పండించిన జొన్నను కేంద్రాల వద్ద ఉంచేందుకు నానా






తిప్పలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రంలో నత్తనడకతో కొనుగోలు ప్రక్రియ సాగుతుండడంతో రైతులు రోజులు తరబడి వేచి చూస్తున్నారు. ట్రాక్టర్లలో జొన్నను ఉంచి గంటల తరబడి నిలిపేయడం వల్ల వెయిటింగ్ భారంగా మారింది. కనీసంగా తడవకుండా ఉంచే సౌకర్యాలు లేక, రోడ్డుపైనే తాడిపత్రితో కప్పి రైతులు పంటను రక్షించుకుంటున్నారు. "ఎప్పుడెప్పుడు కొనుగోలు చేస్తారో తెలియదు, మేము కన్నీళ్లు ఆపలేక పోతున్నాం" అని ఓ రైతు వేదన వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో మార్క్ ఫెడ్ డిఎం శ్రీదేవి వివరణ కోరగా, "గోదాంలు నిండిపోవడం, లారీల కొరత కారణంగా కొంత జాప్యం జరుగుతోంది. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం" అని తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం సీఈవో జనార్ధన్ మాట్లాడుతూ, "రైతుల ఇబ్బందులపై ప్రభుత్వానికి నివేదిక పంపించాం. త్వరగా కొనుగోలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. రైతులు పంటలను తడవకుండా కాపాడుకోవడానికి తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శించుకున్న హరీశ్ రావు

నంగునూరు( ప్రజా జ్యోతి)
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో దేవుని నర్మెట గా ప్రసిద్ధి చెందిన నర్మెట గ్రామం లో జరుగతున్న శ్రీ లక్ష్మణ సమీప సీతా



రామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మో త్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి నూతనంగా నిర్మించిన ద్వారాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ళబండి వెంకట రమణ చారి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హరీశ్ రావుకు ఆలయ పూజారులు స్వాగతం చెప్పి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం హరీశ్ రావుకు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హరీశ్ రావును సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడమే కాక, ఆలయం చుట్టూ ప్రహరీ గోడకు గ్రిల్స్ తో పాటు, ద్వారాలను స్వంత ఖర్చులతో నిర్మించిన ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ల బండి వెంకట రమణాచారి దంపతులను హరీశ్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో , బీఆర్ఎస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు సుశీల రెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కూతురు రాజిరెడ్డి, దువ్వల మల్లయ్య,పుప్పాల నారాయణ, శనిగరం బాబు, మాజీ సర్పంచులు నార్లపురం



శ్రీనివాస్, నాయిని రవీందర్ రెడ్డి తేలు సురేష్ లింగంపల్లి కనకరాజు, పాల్గొన్నారు

## అమర వీరజవాన్ మురళీ నాయక్ కు కోహెడ యువత నివాళులు

### -దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన వీరుడి త్యాగాన్ని ఎప్పటికీ మరిచిపోలేం..

కోహెడ, మే 10 (ప్రజా జ్యోతి):
కోహెడ మండల కేంద్రంలో, దేశ సరిహద్దుల్లో అమాయక ప్రజలను కాపాడుతూ ఉగ్రవాద దాడిని అడ్డుకున్న సందర్భంగా ప్రాణత్యాగం చేసిన భారత సైనికుడు అమర వీర జవాన్ మురళీ నాయక్ కి స్థానిక యువత ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కోహెడ మండల యువత మాట్లాడుతూ,భారత మాత సేవలో తన ప్రాణాలను ధారపోసిన మురళీ నాయక్ ధైర్యసాహసాలు యావత్ దేశానికి గర్వకారణం. వారి త్యాగాన్ని ఎప్పటికీ మరిచిపోలేం,అని పేర్కొన్నారు. మురళీ నాయక్ కుటుంబానికి మండల ప్రజల తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ నివాళి కార్యక్రమంలో కొండబత్తిని సతీష్, నరాల శ్రీకాంత్, తిప్పారపు నాగరాజు, బండ సుమన్ యాదవ్, రేవోజు సుధీర్, కందాల వెంకటేష్, కంది సతీష్ రెడ్డి, వట్టిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, వేముల రమేష్, జాలిగాం అనిల్, సురభి శంకర్ రావు, మంద మల్లయ్య, యాద అశోక్, చామంతుల మహేష్, ఉత్తునూరి శ్రీకాంత్, చామంతుల బబ్బులు, మహమ్మద్ జాకీర్, పొన్నాల సురేష్, సకినాల రమేష్, లింగారెడ్డి, ఆగమతిని శ్రీనివాస్, సమ్మ రవి, అరవింద్, అజయ్, తిప్పారపు రాకేష్, దానబోయిన రమేష్, గానబోయిన అజయ్, అనిల్, బుర్ర బాలయ్య, లింగం, నాగరాజు, రాజు, వేణు, తిరుపతి, కట్ట రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## సజావుగా కొనుగోలు ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.
శనివారం రామాయణపేట మండలం అక్కన్నపేట లో ఏర్పాటు చేసిన





ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కి సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంకు తేమశాతం రాగానే కొనుగోలు ప్రక్రియ మొదలవ్వాలని... ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు, రైతుల ఖాతా వివరాలను ఎలాంటి ఆలస్యం కాకుండ ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.అకాల వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సరిపడా టార్ఫాలిన్ లను,గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి అనుగుణంగా..లారీలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, మండల తహసీల్దార్ పాల్గొన్నారు.

## నిబంధనల పేరుతో దళితులకు దూరమవుతున్న పథకాలు

**సిబిల్ స్కోర్ విధానం ద్వారా పథకాన్ని పెదలకు అందకుండ కుట్రలు**

**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల.శంకర్**

చిన్నకోదూర్ ,మే10(ప్రజాజ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస పథకాన్ని సిబిల్ స్కోరు ఆధారంగా అమలు చేయడం వలన అసలు లబ్ది పొందాల్సిన పేద దళిత కుటుంబాలకు అందని ద్రాక్షగా మారుతుంది, సిబిల్ స్కోర్ విధానాన్ని ఎత్తివేసి, బ్యాంక్ లింకెజ్ లేకుండా రుణాలు అందించాలని. ఈ



సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల. శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే బ్యాంకు బాధితులుగా మారిన ఎంతో మంది దళిత పేద కుటుంబాలు గతంలో తీసుకున్న లోన్లు, వాటికి సంబంధించిన చెల్లింపులు కట్టని కారణంగా. సిబిల్ స్కోర్ దెబ్బ తినడం జరిగిందని, ఇప్పుడు అదే సాకుగా చూపిస్తూ సిబిల్ స్కోర్ను రాజీవ్ యువ వికాస పథకానికి అర్హతగా మారుస్తే, దాదాపు 40 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉ ఒదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాస్ పథకానికి 16.25 లక్షల మంది దరఖాస్తు చేసిన నేపథ్యంలో, ఇంత పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.పథకం కింద నిధులు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయబడతాయి కాబట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.వెంటనే బ్యాంకు అధికారులతో చర్చించి, సిబిల్ సర్కార్ వంటి విధానాలకు స్వస్తి పలికే విధంగా పునరాలోచన చెయ్యాలి. దళిత బహుజన ఫ్రింట్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

## సైనికుల క్షేమాన్ని కాంక్షిస్తూ... వర్గల్ క్షేత్రంలో ప్రత్యేక పూజలు

### ధర్మం వైపు నిలిచిన భారతావనిదే విజయం
### ప్రముఖ సిద్ధాంతి చంద్రశేఖర శర్మ

సైనికుల క్షేమాన్ని కాంక్షిస్తూ ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో వేద పండితులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ ధర్మం వైపు నిలిచిన భారతావనిదే విజయమని స్పష్టం చేశారు. ముఖ్యంగా శ్రీ విద్యాధరి అమ్మవారి సంపూర్ణ



ఆశీస్సులు, కృపాకటాక్షాలు దేశ సైనికులు, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. పాక్ ఉగ్రమూకల దాడికి ప్రతిఘటనగా దేశ ఆర్మీ చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" చారిత్రాత్మకంగా నిలిచి విజయ పరంపర కొనసాగిస్తుందని తెలిపారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో పాలకులు తీసుకునే నిర్ణయాలకు, దేశ ఆర్మీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. దేశ సంక్షేమ%శీ%, సైనికుల సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వ%శీ% తీసుకున్న నిర్ణయం మేరకు వర్గల్ క్షేత్రంలో ప్రతినిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిద్ధాంతి చంద్రశేఖర శర్మ వివరించారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘము మండల నూతన కార్యవర్గం ఎన్నిక

చిన్నకోదూర్ , మే 10 (ప్రజాజ్యోతి) :
మండల కేంద్రంలోని శనివారం రోజు 24 గ్రామాల యాదవ సంఘము సభ్యులచే మండల నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండలం అధ్యక్షులు గా కిష్టాపూర్ గ్రామానికి చెందిన సందబోయిన పర్శరాం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,అంతేకకుండా ఉప అధ్యక్షులు గా బంక పోచయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి గా సిద్దుల శ్రీనివాస్, కార్యదర్శిలుగా సందబోయిన వెంకటనర్సయ్య, పొట్ల ఎల్లయ్య, క్యాషియర్ గా ఇస్కిల్ల పర్శరాములు గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతు యాదవ్ సంఘాల అభివృద్ధికి కృషి ఎల్లవేళలా చేస్తామన్నారు .తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆయా సంఘాల యాదవ నాయకులు కాల్వ ఎల్లయ్య యాదవ్, సంపత్ యాదవ్, మీసం మహేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,రాములు యాదవ్, రాజు యాదవ్, కన్నబోయిన రాజు యాదవ్,బాలకిషన్ యాదవ్, మల్లేశం యాదవ్, మల్లేశం యాదవ్,శ్రీనివాస్ యాదవ్,సత్తయ్య,వివిధ గ్రామాల యాదవ సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మానవత్వం చాటుకున్న యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్





**పరిగి, మే 10 (ప్రజాజ్యోతి) :** నాయకులు అంటే తెల్ల చొక్కా వేసుకొని మీటింగ్ లలో ఎన్నికలలో ఆర్భాటం చేసే వారు కాదు ఆపదలో సామాన్య ప్రజలకు ఆదుకునే వారని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ నిరూపించారు. శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్ సమీపంలో ఇండియన్ పెట్రోల్ బంక్ ఉన్న గోదాం నుండి బయటకు వస్తున్నా డీసీఎం ను గూడూరు గ్రామానికి చెందిన భార్యాభర్తలు స్కూటీపై వస్తున్న క్రమంలో ఢీకొట్టడంతో స్కూటీ పై ఉన్న వ్యక్తి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి సంఘటన స్థలంలోనే రక్తంతో వున్న తన భర్తను భార్య సహాయము కోరకు రోదిస్తుండగా స్థానికులు అంబులెన్స్ కు సమాచారం అందించారు. అంబులెన్స్ రావడానికి సమయం పట్టడంతో గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమించుతుందని గ్రహించి పరిగి నుండి తన గ్రామం రాపోల్ కు కారులో వెళ్తున్న నాగవర్ధన్ కారు ఆపి వారిని పరామర్శించి అంబులెన్స్ ఆలస్యం అవుతుందని తెలుసుకొని స్వయంగా తన మిత్రులు శేఖర్ ఎడిసన్ ద్వారా క్షతగాత్రులను తన కారులో ఎక్కించుకొని పోలీసులకు సమాచారం ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు నాగవర్ధన్ ఆపద లోనే కాదు అత్యవసర పరిస్థితుల్లో కూడ సహాయము అందించారని పలువురు ప్రశంసించారు. నాగవర్ధన్ మాట్లాడుతూ నా కర్తవ్యంగా భావించి తను సేవా చేయడానికి నిస్వార్థంగా ఎల్లప్పుడు ముందు వుంటానని తెలిపారు.

## బ్రౌన్ బియర్ బేకర్స్‌ను ప్రారంభించిన రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ లోగల నల్లగండ్ల మెయిన్ రోడ్డు వద్ద నూత నంగా ఏర్పాటు చేసిన బ్రౌన్ బియర్ బేకర్స్‌ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నాణ్యతతో కూడిన బేకరీ ఐటమ్స్‌ను వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండ విజయ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, బేకరీ యాజమానులు విజయ్ రెడ్డి,విజయందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రవీందర్ గౌడ్, సతీష్, మల్లేష్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ అత్యవసరం

### – ప్రజల భద్రత కోసం పూర్తి స్థాయి మాక్ డిజాస్టర్ డ్రిల్ నిర్వహణ



**శేరిలింగంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి):** అత్యవసర పరిస్థితుల్లో మరింత సమర్థవంత మైన స్పందన కోసం, మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ, ఈ రోజు ఒక మాక్ డిజాస్టర్ డ్రిల్‌ను నిర్వహించింది. భారీ అగ్నిప్రమాదం లేదా సామూహిక ప్రమాదం వంటి పరిస్థితిని ఆధారంగా తీసుకుని, ఈ డ్రిల్ ద్వారా సమగ్ర ప్రతిస్పందన వ్యవస్థను పరీక్షించారు. ఈ డ్రిల్‌లో ఆసుపత్రి వైద్య సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు, ఫైర్ సర్వీసు సిబ్బంది, పోలీస్ మరియు అంబులెన్స్ సేవల బృందాలు భాగస్వామ్యం అయ్యారు. ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా డా. అనిల్ కృష్ణ, ఛైర్మన్ %ఇ% మేనేజింగ్ డైరెక్టర్, మెడికవర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ: ప్రిపరెడ్నెస్ ఇది ప్రొటెక్షన్ మేము ఆసుపత్రిలోనే కాదు, సమాజం మొత్తం సురక్షితంగా ఉండేలా కట్టుబడి ఉన్నాం. ఈ డ్రిల్ ద్వారా మేము ప్రజలకు హామీ ఇస్తున్నాం:ఏ విపత్తుకైనా మేము సిద్ధంగా ఉన్నాం. ఈ కార్యక్రమాన్ని పలువురు రోగులు,వారి బంధువులు,ఆసుపత్రిలో ఉన్న ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించారు. వారికి తక్షణ సహాయం, మరియు అత్యవసర మొబైల్ నంబర్లపై అవగాహన కల్పించబడింది. ఆరోగ్య సంరక్షణ అనేది ఆసుపత్రి గోడలకే పరిమితం కాదు. ప్రజల అవగాహన, బృందచర్యలు,ముందస్తు సిద్ధతతో కూడిన సేవలే నిజమైన వైద్యం. ఈ విధంగా, మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల భద్రత కోసం ఒక నమ్మదగిన స్థంభంగా తన పాత్రను మరోసారి నిరూపించుకుంది.

## సీసీఐ కంపెనీలో కాంట్రాక్టు కార్మికుడు మృతి

- కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ తోటి కార్మికుల ఆందోళన
- కంపెనీ నుండి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- కంపెనీ నిర్వాహకుల హామీ
- మృతుడి కుటుంబానికి మద్దతుగా నిలిచిన ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు





**తాండూర్ మే 10 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామ శివారులోని సిసిఐ సిమెంట్ కర్మాగారంలో ఒప్పంద కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న ఉసేన్ అలీ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న తోటి కార్మికులు ప్రజాప్రతినిధులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి ఆందోళనకు దిగారు. దీంతో కంపెనీ యాజమాన్యంతో పాటు కాంట్రాక్టర్ స్పందించి ఒప్పంద కార్మికుడిగా పని చేస్తున్న ఉసేన్ అలీ అనారోగ్యం కారణంతోనే మృతి చెందినట్లు నిర్ధారించడం జరిగిందని చెప్పారు. ఎలాంటి ప్రమాదం జరగలేదని కార్మిక సంఘాలతో పాటు కుటుంబ సభ్యులకు తెలిపినట్లు చెప్పారు. మృతుడి అంత్యక్రియల కోసం రూ 25 వేలు నగదు మరో రూ 75వేలు నగదు రూపంలో ఇస్తామని హామీ ఇచ్చినట్లు స్థానిక మాజీ ఎంపిటిసి రాజ్కుమార్, కార్మిక సంఘాల నాయకులు చెప్పారు. ఒప్పంద కార్మికులకు చట్టపరంగా వచ్చే, ఈడి. ఎల్ఐ,ఎంప్లాయిస్ డెత్ ఇన్సూరెన్స్, గ్రాడ్యువిటీ వంటి సదుపాయాలతో పాటు, మృతుడి భార్యకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామంటూ హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు శరణప్ప, కరణ్ కోట్ మాజీ ఉప సర్పంచ్ హేమంత్ కుమార్, తోటి కార్మికులు తదితరులు ఉన్నారు.

## కార్మికుడు హుసేన్ అలీ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి

### – రూ 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలి – కంపెనీ నిర్వాహకుల బెదిరింపులకు భయపడం – సీఐటీయూ, సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ మండిపాటు





**తాండూర్. మే 10 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామ శివారులోని సిసిఐ సిమెంట్ కర్మాకారంలో నైట్ డ్యూటీ చేస్తున్నా కార్మికుడు హుస్సేన్ అలీ అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, సిసిఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శరణప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన కార్మికుని కుటుంబానికి సీసీఐ కంపెనీ యాజమాన్యం తక్షణం రూ 25 లక్షలు చెల్లించాలని వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం నైట్ డ్యూటీ చేయడానికి వెళ్లిన ఒప్పంద కార్మికుడు హుస్సేన్ హలీ కంపెనీలోని పంప్ హౌస్ లో విధులు నిర్వహిస్తుండగా అనుకొని ఘటనతో మృతి చెందాడని చెప్పారు. గమనించిన తోటి కార్మికులు యాజమాన్యానికి కార్మికులకు తెలియజేయగా యాజమాన్యం శనివారం ఉదయం 4 గంటలకు శవాన్ని పంచనామా చేయకుండానే పోలీసులు యాజమాన్యం కుమ్మక్కై కార్మికులను బెదిరించి శవాన్ని ఆంబులెన్స్ తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలించినట్లు చెప్పారు. సమాచారం తెలుసుకున్న కార్మికులు రాజకీయ నాయకులు కార్మిక సంఘ నాయకులు అక్కడికి చేరుకొని కార్మికుల కుటుంబ సభ్యులు కంపెనీ గేటు దగ్గర ఆందోళన చేపట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో కరన్ కోట్ మాజీ ఉపసర్పంచ్ హేమంత్ కుమార్. కాంగ్రెస్ నాయకులు మాజీ ఎం.పి.టీ.సీ. రాజ్ కుమార్. కార్మిక సంఘం నాయకులు పాల్గొనట్లు చెప్పారు.

## సమయపాలన పాటించని హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

- రోగులకు వైద్య సేవలు అందించడంలోనూ నిర్లక్ష్యం
- మధ్యాహ్నం 12 గంటల లోపు సూపరిండెంట్ గదికి తాళం
- ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన కార్పొరేటర్ కొప్పుల





**అబ్దుల్లాపూర్ మెట్టు మే10 (ప్రజా జ్యోతి) :** లక్షల రూపాయల జీతాలు తీసుకునే హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రోగులకు లక్షణంగా వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలం అయ్యారని, తాము విధులకు హాజరయ్యామంటూ వేలిముద్ర వేసుకొని ఇంటి దారి పడుతున్నారని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యులు ప్రజలకు సరైన వైద్య సేవలు అందించడం లేదని, వైద్య సేవలను నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ తూతూ మంత్రంగా వైద్య సేవలు అందిస్తున్నారని రోగుల నుండి ఫిర్యాదులు అందడంతో కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి రంగంలోకి దిగి శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మధ్యాహ్నం 12 గంటల లోపు ఆసుపత్రి సూపరిండెంట్ గదికి తాళం వేసి ఉండడం గమనించిన కొప్పుల ఆసుపత్రి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ వేలిముద్ర వేసి వెళ్ళిపోవడమే తన దినచర్యగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేసే అవుట్ సోర్సింగ్, శానిటేషన్ సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని చుట్టుపక్కల గ్రామాల నుండి వైద్య సేవల కోసం వచ్చే రోగులు ఆరోపిస్తున్నారని, ఇదే విషయాన్ని ఇటీవల పత్రికలు కూడా వార్తా కథనాలను ప్రాశాయని తెలిపారు. రోగుల వద్దకు వెళ్లి మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ రోగులకు సేవలు అందించాలని చెబుతున్న వైద్యులు ఆ దిశగా ఆచరణలో పెట్టడం లేదన్నారు. ఆసుపత్రిలో 30 పడకల సౌకర్యం నుండి 28 మంది రోగులు కూడా ఉండగా, 20 మంది వైద్యులు ఉండాల్సిన ఇక్కడ 5 మంది వైద్యులతో తూతూ మంత్రంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ వైద్యుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనబడుతుందని, ఇప్పటికైనా వైద్యులు తమ తీరు మార్చుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి సకాలంలో విధులకు హాజరు కావాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. డాక్టర్ దుర్గా (ఫిజీషియన్) డాక్టర్ పురుషోత్తం (పీడియాట్రిషన్) నర్సింగ్ సిస్టర్, శానిటేషన్ సూపర్వైజర్ సందీప్, సిబ్బంది, బిజెపి నాయకులు ప్రమోద్ రెడ్డి, మోహన్ రెడ్డి, కడారి యాదగిరి యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటరమణ గౌడ్, జయతేజ, సంపత్ గౌడ్, యాదగిరి గౌడ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జగన్
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య
- ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):** ఈ నెల 30న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యకాసం జిల్లా అధ్యక్షుడు అంజయ్య పిలుపునిచ్చారు. చింతపట్లలో శనివారం ఉపాధి హామీ కూలీల నిర్వహిస్తున్న పనుల్ని వారి సమస్యలను అంజయ్య అడిగి తెలుసుకున్నారు. కూలీలు చేస్తున్న పనులకు క్రమం తప్పకుండా బిల్లులు రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరవులో కూలీలను ఆదుకుంటున్న ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేసి కూలీలకు దూరం చేసే పనిలో కేంద్రం ఉందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన మార్పులతో క్రమంగా మళ్ళీ వలసలు పెరుగుతున్నాయని అన్నారు. ఏ గ్రామంలో చూసిన క్రమంగా కూలీల సంఖ్య 50 నుంచి 100 లోపు మాత్రమే పనులు నిర్వహిస్తున్నారని దీనికి తోడుగా సమ్మర్ అలవెన్సులు, ప్రయాణ చార్జీలు రద్దు చేసిందని అన్నారు. కనీస వేతన చట్టా ప్రకారం రోజు కూలి 600 ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో పాటు ఈనెల 30న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాలో కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు సిహెచ్ సత్యం యాదగిరి కూలీలు ఉన్నారు.



## కైదమ్మ కుంట చెరువును సుందరశోభితవనంగా తీర్చిదిద్దుతాం

### పిఎసి చైర్మన్ ఆరకెపూడి గాంధీ గాంధీ



**శేరిలింగంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ తో దశ దిశ మారునని, చెరువును సుజల జలంతో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తాం. పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలా భాగంగా సుందరికరణ పునరుద్ధరణ పనులను పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావా లని, కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది అని అన్నారు. చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను, అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యేకి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన ఎమ్మెల్యే స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి గతంలో చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే. అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది. తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పటం జరిగినది. చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని, చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని, చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసి, ప్రజలకు చక్కటి ఆహ్లాద కరమైన వాతావరణాన్ని అందిస్తామని, అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని ఎమ్మెల్యే చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దేవతలు కొలువుండేలా ఆలయాల నిర్మాణం హర్షనీయం

- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**యాచారం, మే 10 (ప్రజాజ్యోతి):** మానసిక ఆధ్యాత్మిక ప్రశాంతతకు దోహదపడుతున్న ఆలయాలు మానవ దైనందిన జీవితానికి నిలయాలుగా ఉంటూనే దేవాలయాలు నిరంతరం ప్రవర్ధమానమై ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతతను చేకూరుస్తున్నాయని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మల్కీజుగుడలో ఎల్లమ్మ, ఈదమ్మ, మార్కమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామంలో గ్రామ దేవతలు కొలువుండేలా దేవాలయాలు నిర్మించడం హర్షించదగ్గ శుభపరిణామం అన్నారు. పూర్వం చిన్న చిన్న దేవాలయాలు నిర్మించి రాళ్లపైన దేవతల విగ్రహాలు ప్రతిష్టించేవారని కానీ నేడు గ్రామాల్లో దేవతలకు దేవాలయాలు నిర్మిస్తూ దేవతామూర్తులు ఆలయాల్లో కొలువై ఉండేలా దేవత మూర్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందేలా సస్యశ్యామలంగా ఉండేలా ప్రతిష్టించబడిన దేవతలు అన్ని వర్గాల ప్రజలను ఆదుకొని ఆశీర్వదించేలా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అన్ని గ్రామాల్లో గ్రామ దేవతలు కొలువుండేలా ఆలయాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తొర్రూరు, మునగనూరులో వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని తానే స్వయంగా నిర్మాణం చేసేలా భగవంతుడు శక్తిని ప్రసాదించాడని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చేలా మరింత కృషి చేస్తానని చెప్పారు. దేవాలయ నిర్మాణ దాతగా వెంకట్ రెడ్డి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు కే శ్రీనివాస్ రెడ్డి, గజ్జి రామకృష్ణ యాదవ్, నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, అమృత సాగర్, ఉప్పల భాస్కర్ గుప్తా, వరికుప్పల సుధాకర్, చీర శేఖర్, నెర్రె శ్రీశైలం, పాండురంగారెడ్డి, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగిత్యాల చలిగల్ మ్యాంగో మార్కెట్లో శ్రమ దోపిడీ

### కార్మికులకు డబ్బులు ఇవ్వాలని ఏఐటీయూసీ నేత వెన్న మహేష్ డిమాండ్
### బ్రతుకు తెరువు కోసం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు
### వ్యాపారులు సిండికేట్ అయి కార్మికులకు, రైతులను ముంచుతున్న వైనం

జగిత్యాల, మే 10, ప్రజాజ్యోతి:
తెలంగాణ లో అతి పెద్ద మార్కెట్ జగిత్యాల మామిడి మార్కెట్ జాతీయ స్థాయిలో పేరుంది., ప్రతి ఏటా కోట్లలో మామిడి వ్యాపారం జరుగుతోంది.జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కామారెడ్డి, వరంగల్ తదితర జిల్లాలతో పాటు తెలుగురాష్ట్రాలు, ఇతర రాష్ట్రాల్లో పండించిన మామిడి పంట జగిత్యాల మార్కెట్లోకి తీసుకువచ్చి రైతులు విక్రయిస్తారు., అయితే ఈ మార్కెట్లో సిండికెట్ మూలంగా ధర అనుకున్న స్థాయిలో రావడం లేదని మామిడి రైతులు వాపోతున్నారు. ఇక్కడి మామిడి తోటలను గుత్తకు తీసుకున్న గుత్తేద్దారులు మామిడి కాయలను ఇతర రాష్ట్రల నుండి కార్మికులతో కోయిస్తుంటారు., అలాగే మ్యాంగొ మార్కెట్లోకీ వాహనాల్లో తీసుకువచ్చిన మామిడి కాయలను అన్ లోడ్ చేయడం, కాయలను వివిధ రకాలుగా వేరు చేయడం, తూకం వేయడం, పెట్టెల్లో భద్రపర్చడం, మళ్ళీ లారీల్లో లోడ్ చేయడం వంటి పనులను లోకల్ లేబర్స్ పాటు ఇతర ప్రాంతాల కార్మికులతో గుత్తే దారులు చేయిస్తుంటారు. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిస్సా, జార ఒడ్, మహారాష్ట్ర ల నుండి వచ్చిన వలస కార్మికులను మామిడి గుత్త దారులు తమ తోటలో మామిడి కాయలు తెంపుకున్నాక డబ్బులు ఇవ్వట్లేదని ఏఐటీయూసీ నాయకులు వెన్న మహేష్ పేర్కొన్నారు., శనివారం వెన్న మహేష్ ను వలస కార్మికులు కలిసి ఈ విషయం గూర్చి విన్నవించగా స్పందించిన ఆయన మ్యాంగో మార్కెటును సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించారు. గుత్తే దారులతో మాట్లాడినట్లు తెలిపారు వేసవి కాలంలో శ్రమకోర్చి కుటుంబాల పోషణ కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చి తోటలోని మామిడి కాయలు తెంపి కష్టపడ్డప్పటికి మాకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కూలీలు ఆవేదన పడుతున్నారని తన దృష్టికి తీసుకువచ్చారాని, అలాగే డబ్బులు ఇవ్వకుండా శ్రమదోపిడీకి గురిచేస్తున్నారని చాలా పిర్యాదులు వచ్చాయాని మహేష్ తెలిపారు. శ్రమ దోపిడీకి పాల్పడుతున్నా గుత్తేద్దారులు వెంటనే కూలీల డబ్బులు చెల్లించాలని మహేష్ డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులు మార్కెట్ ను సందర్శించి కార్మికులు పడుతున్న ఇబ్బందులను



తొలగించాలని, అలాగే పనులు చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న గుత్తే దారులు, మామిడి రైతులను చట్ట పరమైన చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయ%శీ% చేయాలనీ వెన్న మహేష్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే సంజాయ్ కుమార్ ని కలిసిన నూతనంగా నియమితులైన మండల విద్యాధికారి చంద్రకళ

జగిత్యాల అర్బన్, మే 10, ప్రజాజ్యోతి
జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి గా నూతనంగా నియామకమైన డి .చంద్రకళ



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి క్యాంపు కార్యాలయం లో కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశం

జగిత్యాల, మే 10, ప్రజాజ్యోతి:
మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు తీర్పు తర్వాత శాసనసభలో చట్టపరంగా



శాసనం చేసి వర్గీకరణ ఫలాలు మాదిగ ఉప కులాలకు అందే విధంగా చేయడంలో రాష్ట్ర మంత్రి వర్యులు రాజనర్సింహ కీలకంగా వ్యవహరించారనీ, గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగలకు మరియు ఉపకులాలకు తీవ్ర నష్టం వాటిల్లిందనీ,ప్రస్తుతం మన దేశం పాకిస్తాన్తో యుద్ధం చేస్తుందని,ఈ క్లిష్ట సమయంలో మన భారత ఆర్మీకి సంపూర్ణ మద్దతు జిల్లా కాంగ్రెసు పక్షానఉంటుందనీ,ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్రమంత్రి దామోదర్ రాజనర్సింహ మెడికల్ కళాశాల మరియు నర్సింగ్ కళాశాలకు సంబంధించిన సమస్యలపై ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.


## శ్రీసూర్య ధన్వంతరి దేవాలయం లో అఖండ రామ కృష్ణ నామ సంకీర్తనలు

**భక్తులచే 9 గంటల పాటు హరే రామ-హరే కృష్ణ నిర్విరామ సంకీర్తన**

జగిత్యాల, మే10,ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువైన శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవముల అంగ రంగా వైభవంగా జరుగుతున్నాయి







బ్రహ్మోస్తావాలూ లో భాగంగా మూడవ రోజు న శనివారం రోజున ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, నిత్య అభిషేకములు గావించుకోని భక్తులకు స్వామివార్ల దర్శనం కలిపించారు తదుపరి విచ్చేసి నటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు బ్రహ్మోత్సవాలు లో భాగంగా మూడవ రోజున వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భజన భక్త బృందాలచే రామ నామ కృష్ణ నామ సంకీర్తన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 9 గంటల పాటు నిర్విరామంగా హరే రామ – హరే కృష్ణ నామ సంకీర్తన జరిపారు ఈ సంకీర్తన లలో జగిత్యాల గణేష భక్త మండలి సభ్యులచే ప్రారంభమై తదుపరి "హనుమాన్ భజన మండలి" –జగిత్యాల, అల్లీపూర్, చలిగల్ భజన మండలి వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలు పూరేల్లి రాజన్న, బండారి ముత్త య్య, పడాల శంకర్ స్వామి వార్ల ఆధ్వర్యంలో భజన జరిగింది. తదుపరి ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ %ఉ% చైర్మన్. డాక్టర్.వడ్లగట్ట రాజన్న ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్ఆలయ అర్చకులచిలుకముక్కు నాగరాజు మరియు చిలకముక్కు విష్ణు అధ్యక్షులు పాల్ తెపు శంకర్, ధనుంజయ్, విద్యా సాగర్, తవుటు రాంచంద్రం, పెద్దిశ్రీనివాస్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్, ప్రవీణ్, సింహాద్రి, మహేష్ తదితరులు మరియు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ, భారతి,తదితరులుపాల్గొన్నారు

## పేద ప్రజల పక్షపాతి జువ్వాడి రత్నాకర్ రావు...

**– జువ్వాడి రత్నాకర్ రావు ఆశయాలను కొనసాగిస్తాం...**
**– కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**
**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వడి శేఖర్ రావు**

కోరుట్ల మే 10 ప్రజాజ్యోతి ప్రతినిధి:
కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్



ఆధ్వర్యంలో జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహం వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వడి శేఖర్ రావు లు విచ్చేసి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రతి ఏటా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు రత్నాకర్ రావు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు ఇందులో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శేఖర్ రావు లతో కలిసి ప్రారంభించారు అనంతరం జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహానుభావులు రత్నాకర్



రావు అని స్వర్గీయ రత్నాకర్ రావు అనుక్షణం పేద ప్రజల కోసం పరితపించేవారని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సింది ఉందని తాము తమ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రత్నాకర్ రావు ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడుతూ నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటామన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వాడి శేఖర్ రావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## భూ నిర్వాసితులకు అర్హతల మేరకు న్యాయసమ్మత పరిహారం కల్పిస్తాం

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగిరి, మే 10 (ప్రజాజ్యోతి) :
జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా న్యాయమైన పరిహారం



అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ.శ్రీ హర్ష హామీ ఇచ్చారు. శనివారం మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన భూ నిర్వాసితుల సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరంగల్%-%మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సానుభూతితో స్పందించారు. భూములతో పాటు అందులో ఉన్న బావులు, మోటార్లు, పైప్‌లైన్‌లు, పండ్ల చెట్లు, అటవీ చెట్లు వంటి నిర్మాణాలకు సరైన పరిహారం అందలేదన్న నిర్వాసితుల ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రతీ దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి నిర్మాణానికి సరైన విలువ నిర్ణయించి పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని, అధికారులు సమర్పించే



నివేదికల ఆధారంగా జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపించనున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్, జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహసీల్దార్ కుమారస్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

## భారత సైనికులకు మద్దతుగా జర్నలిస్టుల సంఘీభావ ర్యాలీ

కరీంనగర్ బ్యూరో, మే 10, (ప్రజాజ్యోతి)
ఉగ్రవాదాన్ని ప్రేరిపిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచపటంలో లేకుండా చేయాలని... జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్ అన్నారు. భారత సైనికులకు మద్దతుగా కరీంనగర్ లో జర్నలిస్టులు సంఘీభావ ర్యాలీ చేపట్టారు. నగరంలోని తెలంగాణ చౌక్ లో టీయూడబ్ల్యూజే ఐజేయూ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు హాజరయ్యారు. జాతీయ జెండాలను చేతబూని... భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారని గుర్తుచేశారు. ప్రతీకారంగా భారత్ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడులు చేసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట చేసిన దాడులకు త్రివిధ దళాలు ప్రశంసలందుకున్నాయని చెప్పారు. తదనంతరం జరుగుతున్న కాల్పుల్లో పుట్టపర్తి సత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యాడని తెలిపారు. ఆయన కుటుంబానికి యావత్ జర్నలిస్టులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. భారత్ పై కన్నెత్తి చూడాలంటే వణుకు పుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే – ఐజేయు అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శి కొయ్యడ



చంద్రశేఖర్, కోశాధికారి గాజుల వెంకట్, స్టేట్ హెల్త్ కమిటీ సభ్యులు విజయసింహారావు, ఎన్ మహేంద్ర చారి, యాంటీ ఎటాక్ కమిటీ మెంబర్ ఈద మధుకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ శైలేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ పోలు సంపత్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కోశాధికారి జి సతీష్, జాయింట్ సెక్రటరీ ఎచ్ సంపత్, ఎస్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, ఎలుగెటి శ్రీనివాస్, కంకణాల రఘు, రేగుల నర్సింగం కే విజయశంకర్, బి సదానందం, ఎస్ శేఖర్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వీడియో జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## డిఎల్ఆర్ ఏసీ ఫంక్షన్ హాల్ ని ప్రారంభించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్, మే10,ప్రజాజ్యోతి:
జగిత్యాల మండలం హైదరపల్లి పల్లె గ్రామంలో దారుకోట శేఖర్ కి చెందిన హైదేరపల్లి వారికి చెందిన డి. ఎల్.ఆర్ ఏసీ ఫంక్షన్ హాలును మాజీమంత్రి



జీవన్ రెడ్డి చేతుల మీదుగా డి. ఎల్. ఆర్ ఏసీ ఫంక్షన్ హాల్ ప్రారంభించారు మాజీ మంత్రి మాట్లాడుతూ దీనివలన సామాన్య ప్రజలకు రోడ్డుకు పక్కన సామాన్య ప్రజలకు అందుబాటులో నిర్మాణం జరిగింది అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పొలాస నందయ్య , రాదకిషన్, చిరంజీవి, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా ముగిసిన ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులు

కరీంనగర్ బ్యూరో, మే 10, (ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా రథసారధీ పరిపాలన అధికారి గౌరవనీయులు పామెల సత్పతి, ఐఏఎస్ కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, కరీంనగర్ సారథ్యంలో కరీంనగర్ జిల్లాలో విద్యార్థులకు అనేక కార్యక్రమాలను రూపొందించడం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన అవకాశమని ఈ అవకాశాలను విద్యార్థులందరూ




సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉత్తమంగా ఉండాలని సిహెచ్.వి.ఎస్ జనార్ధనా రావు, జిల్లా విద్యాధికారి, కరీంనగర్, వేణు,మండల విద్యాధికారి,రామడుగు, శ్రీ అశోక్ రెడ్డి, ఒలంపియాడ్ సమన్వయకర్త, తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం అధ్యక్షులు మనోహర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి కరీంనగర్ జిల్లా విద్యాశాఖ మరియు అల్ఫోర్స్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో అగ్రగామిగా ఉండటమే కాకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఇతరులపై పైచేయి సాధించాలని తెలిపారు. ఈ క్రమంలో గణితం, సైన్స్ శాస్త్రంలో పట్టు సాధించి అనేక కొత్త విషయాలను రూపొందించి విజయాలను మెరుగుపరచుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించడం చాలా శుభపరిణామని ముఖ్యంగా నరేందర్ రెడ్డి విద్యార్థుల సౌకర్యార్థమై అనేక కార్యక్రమాలను నిర్వహించడం సమాజానికి దిక్సూచి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.

జిల్లా కలెక్టర్ నిరంత పర్యవేక్షణ వలన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని రంగాలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఈ అవకాశాలను విద్యార్థులందరూ ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించి కార్యక్రమాలలో పాల్గొనేందుకు ప్రోత్సాహాన్ని కలిగించి విజయం వైపు పయనించే విధంగా తీర్చిదిద్దాలని చెప్పారు.మండల విద్యాధికారి వేణు మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సకాలంలో సద్వినియోగం చేసుకున్నట్లయితే విజయాలను చాలాసులువుగా సాధించగలుగుతారని చెప్పారు.అశోక్ రెడ్డి ఒలంపియాడ్ సమన్వయకర్త, మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను ఎల్లప్పుడు కూడా అలసత్వం లేకుండా ఉపయోగించుకోవాలని మరియు వాటిలోని రహస్యాలు తెలుసుకొని ముందంజలో ఉండాలని కోరారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థమై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు చేపడుతున్న పలు కార్యక్రమాలకు ఆకర్షితులై అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రవేట్ విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యను అందించడమే లక్ష్యంగా గత రెండు నెలల పైగా విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇప్పించడం జరిగినదని మరియు నేటి వారికి పరీక్ష నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. 8వ తరగతి విభాగంలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలలో డి రాణా, వి.అర్జున్,బి రాజేష్ 9వ తరగతి విభాగంలో ఆర్.శివ సాయి,టి.తేజేశ్వర్, వి.సిరిచందన్,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు,

# 3 రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల

రఘునాథపాలెం ప్రజా జ్యోతి
స్థానిక మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా



మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు. రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు, మల్లెపల్లికు చేరుకుంటున్నాయని అన్నారు. 3 రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కొత్త పనులను చేపట్టి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తున్నట్లు,



రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, డిఇ ఝాన్సీ, ఏడిఏ వెంకటేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన డాక్టర్ మట్టా.

సత్తుపల్లి మే10 (ప్రజా జ్యోతి).
మండల పరిధిలోని భీమవరం గ్రామంలోని ఈజీఎస్ ఉపాధి హామీకి కూలీలు సుమారు 200 మందికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా



దయానంద్ విజయకుమార్ శనివారం మజ్జిగ,కూలింగ్ వాటర్ క్యాన్లు,బిస్కెట్లు,అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా పనిచేసే ప్రదేశంలో నీడ ఏర్పాటు చేసుకోవాలని,ఫస్ట్ ఎయిడ్ అందుబాటులో ఉంచుకోవాలని, ఎండ తక్కువగా ఉన్నప్పుడు పనిలోకి వచ్చి పని చేసుకోవాలని,మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని, వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచనలు సలహాలు వారికి అందజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## వీర జవాన్ కు ఘన నివాళి అర్పించిన డాక్టర్ మట్టా.

సత్తుపల్లి మే10(ప్రజా జ్యోతి)
వేంసూర్ మండల పరిధిలోని భీమవరం గ్రామంలో వీర మరణం పొందిన యువ వీర జవాన్ ఎం.మురళి నాయక్ ఘన నివాళి కార్యక్రమాన్ని గ్రామస్తులు శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా





దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకుడు,చిన్న వయసులోనే భారత దేశ ప్రజలందరికీ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడని, మనందరి కోసం ఆయన ప్రాణాలను ఫణంగా పెట్టి భారత దేశ ప్రజలు ప్రాణాలు కాపాడుతూ,ఆయన ప్రాణాన్ని సైతం వదులుకున్నారని, భారత సైన్యం యువ నాయకుడిని కోల్పోయారని, పాకిస్తాన్ భారతదేశం కాల్పుల్లో వీర మరణం పొందిన ఆయనకు మొదటిగా మౌనం పాటిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. మనకోసం నిద్ర ఆహారాలు మాని ప్రజలందరి కోసం వారు చేస్తున్న కృషికి మనమందరం తోడుగా ఉండాలని, సైనిక కుటుంబాలకు అండగా ఉందామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సాయుధ బలగాలకు సెల్యూట్ ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి మే10(ప్రజా జ్యోతి)



జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో శత్రువు మూకలతో పోరాడి, వీర మరణం పొందిన, భారతదేశ జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. భారతదేశ ప్రజలందరి కోసం సైన్యంలో ముందుండి,దేశ ప్రజల కోసం వీరమరణం పొందిన ఆయనకు ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ భద్రత, దేశ ప్రజల కోసం ప్రాణాలు కోల్పోవడం, దేశ రక్షణ కోసం తీవ్రంగా శ్రమిస్తున్న సాయుధ బలగాలకు సెల్యూట్ అని ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేశారు. యుద్ధ సమయం వీరులు, ధైర్యసహసాలకు వారి కుటుంబాలు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మనల్ని సురక్షితంగా ఉంచుతున్న సాయిధలాల,దేశ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. దేశ పౌరుల రక్షణ కోసం అహోరాత్రులు కష్టపడుతున్న సైనికులకు వందనం,వారి కుటుంబాలకు తోడుగా చేదోడుగా నిలబడదామని అన్నారు. అతి చిన్న వయసులో కుటుంబానికి దూరంగా ఉంటూ యుద్ధ సమయములో తన ప్రాణాలను త్యాగం చేసిన ఆయనకు, సైన్యం మనకు రక్షణగా మన ప్రాణాలు కోసం వారి ప్రాణాలను త్యాగం చేయటం భారతదేశ ప్రజలు చేసుకున్న అదృష్టం అని తెలియజేశారు.

## సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తాం

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సింగరేణి ప్రధాన కార్యాలయం సందర్శించి.. డైరెక్టర్ (పా)తో సమీక్ష

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
నల్ల బంగారం వెలికితీస్తూ..శ్రమిస్తున్న సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అభయమిచ్చారు. శనివారం కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన కార్యాలయానికి వెళ్లి.. ఆ సంస్థ డైరెక్టర్ (పా) కే. వెంకటేశ్వర్లు, జీఎం, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా చూడాలని, కార్మికులకు విధి నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ పరంగా సింగరేణికి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రాంగణ నియామకాల్లో 16 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రముఖ ఐ.టి. రంగ సంస్థ జెట్టీ ల్యాబ్స్ మరియు స్మార్ట్ బ్రైన్స్ కు తమ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత వారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు గాను శనివారం ఆఫర్ లెటర్స్ అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందని, ఐ.టి. రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని అభిప్రాయ పడ్డారు. ఎంపికైన విద్యార్థులు నిరంతరం నైపుణ్యాభివృద్ధి చెందాలని సూచించారు. అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న జెన్ ల్యాబ్స్ లో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం మరియు హెచ్. సి. ఎల్., కోఫోర్జ్ వంటి క్లైంట్స్ కలిగిన స్మార్ట్ బ్రైన్స్ లో ఉద్యోగాలు సాధించడం తమకు గర్వ కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఇంటర్న్ ఇంజనీర్, డిసి ఆపరేషన్స్ మరియు సర్వీస్ డెస్క్ ఇంజనీర్ ఉద్యోగాలకు గాను నిర్వహించిన వివిధ దశల ఎంపికలలో జెన్ ల్యాబ్కు గాను 4గురు, స్మార్ట్ బ్రైన్స్ కు 12 మంది ఎంపికైనట్లు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శిక్షణ అనంతరం 22 నుండి 3.6 లక్షలు వార్షిక ఆధాయంగా లభిస్తుందని తెలిపారు. క్వాల్కామ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు క్లైంట్గా ఉన్న జెన్రా ల్యాబ్స్ కు తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం అటానమస్ గా తమకు తగిన గుర్తింపును తెచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన జెన్ ల్యాబ్స్



హెచ్.ఆర్. పి. నరేంద్ర తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డా.ఎం యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గొలుసు దొంగలు మళ్లీ విజృంభించారు

### బయటతిరగాలంటే బయపడుతున మహిళలు

కూసుమంచి మే 10 ప్రజా జ్యోతి:
కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన బెల్లం సావిత్రి అనే మహిళ కూసుమంచి -ఖమ్మం రహదారి తన నివాసం ముందు నిల్చోని ఉంది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఆమె వద్దకు బైక్ మీద వచ్చిన ఇద్దరు యువకులు ఆమెను అడ్రస్ అడుగుతూ మాటలు కలిపారు. మెడలోని 12 గ్రాముల గోల్డ్ చైన్ లాక్కెళ్ళారు. దొంగా. దొంగా అని అరవడంతో స్థానికులు వచ్చేలోపు చైన్ స్నాచర్లు ఖమ్మం వైపు పారిపోయారు. దీంతో మహిళలు బయట తిరగాలంటేనే బయపడుతున్నారు. దీంతో కూసుమంచి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## సీపీఐ నాయకులు జిల్లా వెంకయ్య మృతి

### ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ వెంకయ్య. భూక్యా నరసంహ

కూసుమంచి మే 10 ప్రజా జ్యోతి
కూసుమంచి మండల పరిధిలోనిగైగోళ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ జిల్లా వెంకయ్య వయో బారంతో శుక్రవారం సాయంత్రం గైగోళ్లపల్లి లో మృతి చెందారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సీపీఐ మండల కార్యదర్శి భూక్యా నరసింహ వెంకయ్య పార్థీవ దేహంపై



ఎర్రజెండా కప్పి, పులమలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూఅమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి గారి నాయకత్వంలో జరిగిన అనేక భు పోరాటాలలో కీలకపాత్ర వహించి ఆదర్శ కమ్యూనిస్టుగా ఉన్నారని అన్నారు. పోలీసులు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడకుండా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓ అక్రమ కేసు బనయించడంతో 7 సంవత్సరాలు జైలు జీవితం సైతం గడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు కత్రోజు పాండు రంగా చారి, గిరిజన సమాఖ్య మండల అధ్యక్షులు భూక్య వీరన్న లాల్ సింగ్ తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కు ధీటుగా వైద్య సేవలు

- -మెడికల్ బోర్డులో దందాలపై ఉక్కుపాదం
- -ఆరోగ్య సమస్యలుంటే నేరుగా సంప్రదిస్తే న్యాయం చేస్తాం
- -దళారులను నమ్మి మోసపోవద్దు
- -వైద్యశాల పరిసరాలలో శుభ్రత పాటించాలి
- -రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి
- -విద్యుత్ దుర్వినియోగం చేయవద్దు
- -గుండెపోటు మరణాలపై ముందస్తు చర్యలు

**ప్రజాజ్యోతితో సింగరేణి సీఎంఓ డా. కిరణ్ రాజ్ కుమార్**

ఇల్లందు, మే 10, ప్రజాజ్యోతి :
కార్పొరేట్ వైద్యశాలకు దీటుగా సింగరేణిలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అందులో భాగంగా సుమారు రూ. 150 కోట్లతో హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను



నిర్మించడం జరుగుతుందని సింగరేణి సీఎంఓ డా. కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు. శనివారం ఇల్లందు సింగరేణి వైద్యశాలను తనిఖీ చేసిన అనంతరం ప్రజాజ్యోతి తో మాట్లాడుతూ కారుణ్య నియామకాలలో భాగంగా మెడికల్ ఇన్వాల్యుడేషన్ కోసం జరుగుతున్న దందాలపై సీఎండి ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందని, అలాంటి దందాలపై ఉక్కుపాదం మోపునున్నట్లు పేర్కొన్నారు. మెడికల్ బోర్డులో ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. మెడికల్ బోర్డులో అన్ఫిట్ చేస్తామని మాయమాటలు చెప్పే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. వైద్యశాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అదేవిధంగా వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్యశాలకు వచ్చే వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించవద్దని, వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని చికిత్స నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా వేసవికాలం అయినందున విద్యుత్ ను దుర్వినియోగం చేయవద్దని, అవసరం ఉంటేనే తప్ప లైట్లు, ఫ్యాన్లు వినియోగించాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా ఆరు వైద్యశాలల్లో డిజిటల్ ఎక్రే పరికరాల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఆ డిజిటల్ ఎక్రే పరికరాలతో పీఎంఈ, ఐయంఈ కి వినియోగించుకోవాలని సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపారు. మెడికల్ బోర్డులో దందాలకు పాల్పడిన వారు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే నేరుగా సంప్రదిస్తే వారికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. టెక్నాలజీకి అనుగుణంగా



సింగరేణిలో వైద్య సేవలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గుండెపోటు వచ్చే వారికి స్టంట్ వేసే కార్డియార్ క్యాట్లాగ్ ను నూతనంగా రామగుండం ఏరియాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాని ద్వారా బెల్లంపల్లి, రామగుండం ఏరియాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గుండెపోటు మరణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సిరియాక్ క్యాంపులను సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియాలలోని వైద్యశాలలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా వైద్యం అందించడం సులభతరం అవుతుందన్నారు. ఇల్లందు ఏరియాలోని వైద్యశాలలో వైద్యులు, సిబ్బందిని త్వరలోనే భర్తీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా వైద్యశాలలో పనిచేసే సిబ్బందికి కాలయాపన కాకుండా యూనిఫార్మ్స్ అందజేస్తామన్నారు. వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఉంటే డివై సీఎంఓ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. కార్మిక ఆరోగ్య శ్రేయస్సే సింగరేణి సంస్థ లక్ష్యమని స్పష్టం చేశారు.

## మాతంగి సంతోష్ కు దళిత రత్న అవార్డు

కొత్తగూడెం,మే 10, ప్రజాజ్యోతి :





ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా దళితరత్న అవార్డుకు మాదిగ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తగూడెం రామవరం ప్రాంతానికి చెందిన మాతంగి సంతోష్ మాదిగ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా శుక్రవారం హైదరాబాదులో మాతంగి సంతోష్ దళిత రత్న అవార్డును అందుకున్నారు. దళితులను ఐక్యం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన మాతంగి సంతోష్ కు దళిత రత్న అవార్డు రావడం అభినందనీయమని పలువురు దళితులు కొనియాడారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత సంతోష్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళితులను ఐక్యం చేయడం, వారి హక్కులను సాధించడమే తమ ధ్యేయమన్నారు. అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. దీంతో వారు ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్దెల శివకుమార్ స్వీరచనలో.. పాకిస్తాన్ -ఖబడ్ధార్" అనే నూతన గీతం

### నూతన గీతాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

కొత్తగూడెం ,మే 10 ,ప్రజాజ్యోతి :
దేశ విపత్కర పరిస్థితిలో కళాకారులు కవులు అన్ని వర్గాల ప్రజలు, సంఘటితమై, శత్రుమూకలను తరిమికొట్టాలి. తెలంగాణ రాష్ట్ర




డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్కఅన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు మానవత్వాన్ని మంట కలిపి మతవిద్వేశంతో, భారతదేశ సమైక్యతను అస్థిర పరచాలని, దొంగ దాడులు చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని, ఈ విపత్కర పరిస్థితిలోకళా కారులు కవులు ముందుకు వచ్చి ప్రజలను ఉన్ముకులను చేయాలని, అన్ని వర్గాల ప్రజలు సంఘటితశక్తిగా ఏకతాటిపై మన దేశానికి వెన్నుదన్నుగా నిలిచి, మన సైనికులలో ఆత్మ స్థైర్యాన్ని నింపి, శత్రు మూకలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రముఖ కొత్తగూడెం కళాకారుడు కవి, సినీగీత రచయిత గాయకుడు , మద్దెల శివకుమార్ కళాకారుడిగా తన గురుతర బాధ్యతతోపాకిస్తాన్ ఖబర్దార్ "అనే చక్కని గీతాన్ని స్వయంగా రచించి



ఆలపించి సమర్పించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. అశ్వరావుపేట లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మద్దెల స్వీయ రచన, గానం సమర్పణతో రూపుదిద్దుకున్న పాకిస్తాన్ ఖబర్దార్ అనే నూతన గీత ఆవిష్కరణను తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయకులు మద్దెల శివ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతోటి పాల్, కోటేశ్వరరావు, అంబేద్కర్ యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల సాయి సుధీర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్ పి మ్యాన్ పవర్ పెంచాలి

ఇల్లందు, మే 10, ప్రజాజ్యోతి :
ఇల్లందు ఏరియాలోని సిహెచ్ పి మ్యాన్ పవర్ పెంచాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో శనివారం సిహెచ్ పి ఇంచార్జ్ డివైజీఎం క్రిస్టోఫర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సిహెచ్పిలో జనరల్ అసిస్టెంట్ల కొరత ఉందని, అదేవిధంగా క్లర్క్ స్టాఫ్ కూడా తక్కువగా ఉన్నారన్నారు. ప్రతి రోజూ రెండు రేకులు బొగ్గు రవాణా జరుగుతుందని, జనరల్ అసిస్టెంట్ల కొరత వల్ల రెక్ చెకింగ్, డంపింగ్ లో చాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. క్లర్క్ ల కొరత వల్ల వేబ్రిడ్జీలలో జనరల్ అసిస్టెంట్లను పెట్టి విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మ్యాన్ పవర్ కొరత వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను నివారించాలని, వివిధ విభాగాల స్టాఫ్ ను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్పి పిట్ సహాయ కార్యదర్శి మహ్మద్ యాకూబ్, నాయకులు వజ్రాల అప్పిరెడ్డి, సంతోష్ కుమార్, కుమార్, రాజలింగం, కుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## నేడు సిపిఐ ఆకునూరు గ్రామ శాఖ మహాసభ

### హాజరుకానున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్

చేర్యాల, మే10, (ప్రజాజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆకునూరు గ్రామ శాఖ 6వ మహాసభ నేడు ఆదివారం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ తెలిపారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం, భవిష్యత్తులో పార్టీ ప్రజాసంఘాల సంస్థ




గత నిర్మాణం కోసం రాబోయే భవిష్యత్తులో పార్టీ బలోపేత మే దిశగా ఈ గ్రామ మహాసభ దోదపడుతుందని తెలిపారు. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహా సభకు సిపిఐ, ఏఐటీయూసీ కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, రాములు, మల్లేశం, రాజు పాల్గొన్నారు.

## పాక్‌కు దెబ్బమీద దెబ్బ

**మొదటిపేజీ తరువాయి..**

ప్రాంతానికి అతి దగ్గరలో ఉంది. మిలటరీ కార్యకలాపాలతో పాటు సివిల్ ఏవియేషన్‌కు కూడా పాక్ దీన్ని వాడుతోంది. చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ఏయిర్‌బేస్, ఇంటర్‌నేషనల్ ఏయిర్‌పోర్టును భారత్ ధ్వంసం చేసింది. భారత్‌పై దాడి చేసి నష్టాన్నికలిగించామని అబద్దాలు ప్రచారం చేసుకుంటున్న పాక్, తమ దేవంలో జరుగుతున్న నష్టాన్ని కప్పి పు÷–చుకుంటోంది. మరోవైపు స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇప్పటికే పలువురు ఎంపిలు ప్రధాని షెహబాజ్‌ను తిట్టి పోస్తున్నారు. మరోవైపు బలూచీ ఆందోళనలు, దాడులు పాక్‌ను ఊపిరిపీల్చుకోకుండా చేస్తున్నాకు. భారత్‌తో యుద్ధానికి దిగిన పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ పక్కలో బల్లెంలా మారింది. బలూచిస్థాన్‌ను స్వతంత్య్ర దేశంగా ప్రకటించుకునే దిశగా బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ' (బీఎల్‌ఏ), ఇతర వేర్పాటువాద గ్రూప్‌లు అడుగులు వేస్తున్నాయి. తాము స్వాతంత్య్రం పొందామని బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశాయి. బలూచిస్థాన్‌లో వరుస దాడులతో పాక్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. భారత్‌పై మిస్సైళ్లు, డ్రోన్లతో దాడి చేసేందుకు పాక్ సైన్యం ప్రణాళికలు రచిస్తుంటే.. బలూచిస్థాన్‌లో కీలక ప్రాంతాలపై బీఎల్‌ఏ పట్టు– సాధిస్తున్నది. బాంబుదాడులు, బుల్లెట్లతో విరుచుకుపడుతూ అక్కడ గస్తీ కాస్తున్న పాక్ సైన్యానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మొత్తంగా ఇటు– తూర్పు ప్రాంతమైన భారత్ నుంచి, అటు– పశ్చిమ ప్రాంతమైన బలూచిస్థాన్ నుంచి జరుగుతున్న దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ప్రస్తుతం పాకిస్థాన్ సైనిక సంపత్తి, ఆర్థిక పరిస్థితి, అంతర్జాతీయ సంబంధాలు వంటి అంశాలను బేరీజు వేస్తే.. అతి త్వరలో పాకిస్థాన్ రెండు ముక్కలు కావొచ్చని, బలూచిస్థాన్ ప్రత్యేక దేశంగా అవతరించే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ నిపుణులు పేర్కొంటున్నారు. బలూచిస్థాన్‌లో బీఎల్‌ఏ, రెబల్స్ గ్రూప్స్ కలిసి కొంత కాలంగా పాక్ సైన్యంపై, ప్రభుత్వ ఆస్తులపై వరుసగా దాడులు చేస్తూ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం బలూచిస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో బీఎల్‌ఏ, రెబల్స్ దాడులు చేసినట్టు– అక్కడి మీడియా సంస్థలు తెలిపాయి. బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో గురువారం నాలుగు చోట్ల దాడులు జరిగినట్టు– స్థానిక రేడియో జుంబేష్ ఇంగ్లిష్ తెలిపింది. క్వెట్టా



వ్యాప్తంగా పేలుళ్లు, తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించినట్టు– వెల్లడించింది. మేం క్వెట్టాతోపాటు– బలూచిస్థాన్ వ్యాప్తంగా అనేక సైనిక పోస్టులపై దాడులు చేసి స్వాధీనం చేసుకున్నాం అని బీఎల్‌ఏ తెలిపింది. కెచ్, మస్టంగ్, కచి ప్రాంతాల్లో పాక్ సైన్యంపై ఆరు దాడులు చేసినట్టు– వెల్లడించింది. దాడులకు సంబంధించిన వీడియోలను వేర్పాటు–వాదులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బీఎల్‌ఏ అధికార ప్రతినిధి జియాంద్ బలూచ్ తెలిపిన వివరాల మేరకు బలూచిస్థాన్‌కు చెందిన ఓ జర్నలిస్ట్ ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. దీని ప్రకారం..

బలూచిస్థాన్‌కు కెచ్ జిల్లాలోని దస్తక్ ప్రాంతంలో బీఎల్‌ఏ రిమోట్ కంట్రోల్ ఐఈడీని పేల్చడంతో బాంబు డిస్పోజబుల్ స్కాడ్‌కు చెందిన ఒక సైనికుడు అక్కడికక్కడే మరణించాడు. అదే జిల్లాలోని కెట్గాన్ ప్రాంతంలో పాకిస్థాన్ ఔట్‌పోస్ట్‌పై దాడిచేసి పలువురు సైనికులను హతమార్చారు. జమురాన్ షా డ్యామ్ ప్రాంతంలో ఐఈడీతో పాక్ ఆర్మీ వాహనాలను ధ్వంసం చేశారు. 'బలూచ్ వీరులు ఇప్పుడు నేరుగా పాక్ సైన్యంతో వీధుల్లో పోరాడుతున్నారు. ప్రజలు మాకు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. మాకు వైమానిక దళ మద్ధతు అవసరం' అని వేర్పాటు–వాదులు ఒక ప్రకటనలో వెల్లడించారు. బలూచిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానికులు, వేర్పాటు– వాదులు పాకిస్థాన్ జెండాలను తొలగించి బలూచిస్థాన్ జెండాలను ఎగురవేశారు. ఈ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని వేర్పాటు–వాదులు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత ఏర్పాట్లకు, అధికారిక పత్రాల తయారీ, పౌరులకు గుర్తింపు కార్డుల జారీకి ఆర్థిక సాయం చేయాలని విన్నవించారు. ఐక్యరాజ్యసమితి శాంతి దళాన్ని తమ ప్రాంతానికి పంపాలని, పాకిస్థాన్ సైన్యం ఆయుధాలను ఇక్కడే వదిలేసి వైదొలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. బలూచిస్థాన్‌లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేసి, క్యాబినెట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. త్వరలోనే దేశ అవతరణ వేడుకలు నిర్వహిస్తామని, దీనికి మిత్ర దేశాలను ఆహ్వానిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వంలో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బలూచిస్థాన్ ప్రజలు పాక్ జెండాలను తొలగించి, సొంత జెండాలను ఎగురవేయడం మొదలు పెట్టారు. ప్రపంచ దేశాలు పాకిస్థాన్‌లోని తమ దౌత్య కార్యాలయాలను బలూచిస్థాన్‌కు తరలించాల్సిన సమయం వచ్చింది. పాకిస్థాన్‌కు వీడ్కోలు.. బలూచిస్థాన్‌కు స్వాగతం' అని బలూచ్ రచయిత మిర్ యార్ బలూచ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## శంషాబాద్ పరిధిలో డ్రోన్ల నిషేధం

హైదరాబాద్,మే10(ప్రజాజ్యోతి): నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు– సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు– సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు– హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్–పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# సమస్యలు కళ్ళముందుంచిన ఎమ్మెల్యే బత్తుల.. పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ ఇలా

### పట్టణంలో ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ విస్తృత పర్యటన.. అధికారులతో సమీక్ష సమావేశం

మిర్యాలగూడ, మే 10,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఏ



కార్యక్రమం చేపట్టినా వినూత్నంగా చేయడం పరిపాటి...అదే కోవలో శనివారం పట్టణ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎదుట పట్టణంలో నెలకొన్న సమస్యలపై... గత ప్రభుత్వం లో జరిగిన అవినీతి, నాసిరకం పనులపై పవర్ పాయింట్ వీడియో ప్రజెంటేషన్ ద్వారా కళ్ళకు కట్టినట్లు చూపారు.... ఎమ్మెల్యే చర్యతో అబ్బురపడ్డ కలెక్టర్ ఇలా త్రిపాఠి... తన సర్వీసులో ఒక ఎమ్మెల్యే ఇలా పట్టణ సమస్యలను వీడియో ద్వారా కళ్ళ ముందు ఉంచటం మొదటిసారి చూస్తున్నాను అంటూ... మెచ్చుకున్నారు. సమస్యలను వీలైనంత త్వరగాపరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ దృశ్యం శనివారం మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో కనుల విందు చేసింది.నల్గొండ జిల్లా మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పట్టణంలో విస్తృతంగాపర్యటించారు.గతంలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమా లను పరిశీలించారు. రామచంద్రగూడెం వై జంక్షన్,తడకమల్ల కూడలి వద్ద గతంలో సుందరీకరణలో భాగంగా రోడ్డు మధ్యలో అందమైన ఫౌంటెన్ లు ఏర్పాటు చేశారు.

కానీ అవి శోభనీయదంతోపాటు ప్రమాదకరంగా మారి అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వాటిని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పట్టణంలో రద్దీని తొలగించేందుకు, ప్రమాదాలనునివారించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన నందిపాడు ఎక్స్ రోడ్, చింతపల్లి ఎక్స్ రోడ్డు లలో ఫ్లై ఓవర్లు నిర్మించాల్సిన ప్రదేశాలను పరిశీలించారు.అనంతరం ట్రాఫిక్ సమస్యలకు అడ్డంకి మారిన చిరు వ్యాపారులకు ఆసరాగా హనుమాన్ పేట ఫ్లైఓవర్ కింద నిర్మించ తలపెట్టిన నూతన సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్ఎస్పి క్యాంపులో ఏర్పాటుచేసిన కళాభారతి ఆడిటోరియంలో మున్సిపల్,రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వీడియో ప్రజెంటేషన్ ద్వారా పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ కు వివరించారు.దానితోపాటు అభివృద్ధి పనుల పేరిట గతంలో జరిగిన అవినీతిని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లా రు.వీటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అవినీతి పై పూర్తి విచారణ జరిపి చర్యలు చేపడతామన్నారు పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఇలా నియోజకవర్గ సమస్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమస్యలను

వివరించిన మొట్టమొదటి ఎమ్మెల్యే మీరే అంటూ కలెక్టర్ బత్తుల లక్ష్మారెడ్డి ని



అభినందించారు.ప్రధానంగా డంపింగ్ యార్డ్ తో సమీప కాలనీ ప్రజలు తీవ ఇబ్బందులు పడుతున్నట్లు ఇప్పటికే తమ దృష్టికి వచ్చిందని, దానిని తొలగించేందుకు పట్టణానికి సుదూర ప్రాంతంలో స్థల సేకరణ జరపాలంటూ రెవిన్యూ అధికారులనుఆదేశించారు. కొత్తగా ఏర్పాటు చేసే డంపింగ్ యార్డులో అధునాతన ట్రీట్మెంట్ ప్లాంట్, చెత్త రీ సైక్లింగ్ వ్యవస్థ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్,ఆర్టీసీ కాంప్లెక్స్,రోడ్డు వెడల్పు కు ఇబ్బందికరంగా మారిన న్యాయపరమైన చిక్కులనుతొలగించేందుకు స్థానిక అధికారులు పూర్తి వివరాలతో ప్రతిపాదనను పంపినట్లయితే కలెక్టరేట్ లోని లీగల్ సెల్ ద్వారా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామన్నారు.పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బందిని పెంచేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగైన అంశాలు తెలుసుకునేందుకు పట్టణ మున్సిపాలిటీకి చెందిన నలుగురు కార్మికులను ఇండోర్ పంపించనున్నట్లు తెలిపారు.గతంలో నిర్మించిన

ఫౌంటెన్లు కారణంగా జరిగిన ప్రమాదాల వివరాలు అందచేసినట్లయితే.ఆ స్థానంలో వాటి ఎత్తు తగ్గించి పునర్నిర్మాణం జరిపి ప్రమాద నివారణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలో బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లయితే ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి నివారణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలో షాదీఖానా కోసం ఎంపిక చేసిన స్థలాన్నిపరిశీలించారు.పనులు మొదలు పెట్టాలన్నారు. అయితే స్థలం సరిపోనందున పక్కనే ఉన్న మరికొంత స్థలాన్ని సేకరించాలని, అందుకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న ఎత్తిపోతల పథకాల పనుల పురోగతిపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి,కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలసి కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్, తహసిల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో శేషగిరి శర్మ, మున్సిపల్ డి ఈ వెంకన్న, పల్లి శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేరుకు 30 పడకల ఆసుపత్రి

- 20 మంది డాక్టర్లకు ఆరుగురు హాజరు
- బోర్డు లేని ఇది ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- "ఎప్పుడు వస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారు ఎవరికీ తెలియని వైనం
- ఇది హయత్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీరు
- చోద్యం చూస్తున్న పై అధికారులు
- జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని మండల ఆఫీస్ ఆవరణంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్లు ప్రజలకు సరైన సేవలు అందించడం లేదని అకస్మాత్తుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హాస్పిటల్ కి వెళ్లడంతో మధ్యాహ్నం 12 గంటలకు సూపర్డెంట్ రూమ్ కి తాళం



వేసి ఉండడంతో గమనించారు అనంతరం హాస్పిటల్ ప్రాంగణం అన్ని వార్డులు పర్యవేక్షించారుఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి చుట్టుపక్కల స్థానిక ప్రజలు,వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు కొంత సిబ్బంది అందుబాటులో లేకపోవడం గమనించారు వారం రోజుల క్రితం నుండి డాక్టర్ల నిర్లక్ష్యంగా వచ్చి వెళ్తున్నారని హాస్పిటల్ లో పనిచేసే ఔట్సోర్సింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విధులు సరిగా నిర్వహించకుండా ప్రజలకు సరైన వైద్యం అందించడం లేదని తెలియడంతో ఈరోజు హాస్పిటల్ లో సరైన సౌకర్యాలు అందిస్తున్నారా లేదా అని విషయంపై అకస్మాత్తుగా హాస్పిటల్ లో పర్యటించడం తో హాస్పిటల్ సూపర్డెంట్ రూమ్ కి మధ్యాహ్నం 12 గంటల లోపే తాళం వేసి ఉండడం విడ్డూరంగా ఉందని అన్నారు. అదేవిధంగా హాస్పిటల్లో

రోగులకు అన్ని సౌకర్యాలు సరిగ్గా అందుతున్నాయా లేదా అని రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకోవడం జరిగింది రోజు హాస్పిటల్ సూపర్డెంట్ ఉదయం వచ్చి తన వేలిముద్రను అటెండెన్స్ వేసుకొని వెళ్లిపోవడమే తన పనిగా నిర్వర్తిస్తున్నారని, తన సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్నారని, ప్రజలకు సరైన వైద్యం అందించకుండా లక్షల రూపాయలు రూపాయల జీతాలు తీసుకుంటూ సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆస్పత్రులకు సహాయం అందిస్తున్న కానీ ఇక్కడ మాత్రం రోగులకు సరైన వైద్యం అందించక పోవడంతో అధికారులపై,సూపర్డెంట్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

ఈ ఆస్పత్రిలో 30 పడకల సౌకర్యం ఉండడం ఎంతో అద్భుతంగా భావిస్తూ ఉండాల్సిన 20 మంది డాక్టర్లు లేకపోగా ప్రస్తుతం ఆరుగురు డాక్టర్లు ఉండడం విడ్డూరం అని అన్నారు హాస్పిటల్ ఉన్నతాధికారి



సూపర్డెంట్ మరియు డాక్టర్లకు ఉన్న సమన్వయ లోపం కనబడుతుందని, వెంటనే తమ సమయపాలన మార్చుకోకపోతే,ప్రజలకు మెరుగైన వైద్యం అందించకుండా వీరు వ్యవహరిస్తున్న తీరు కనబడుతుందని వెంటనే సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని హెచ్చరిస్తూ ఇలాంటి చర్య మళ్ళీ కొనసాగిస్తే సహించబమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న డాక్టర్లు డాక్టర్ దుర్గ ఫిజిషియన్ డాక్టర్ పురుషోత్తం పీడియాటిషన్,నర్సింగ్ సిస్టర్ రిచల్,శానిటేషన్ సూపర్వైజర్ సందీప్ మరియు ఇతర డాక్టర్లు, ఫార్మసిస్టులు,సిబ్బంది మరయు బీజేపీ నాయకులు ప్రమోద్ రెడ్డి,మోహన్ రెడ్డి కడారి యాదగిరి యాదవ్,శ్యాంసుందర్ రెడ్డి,ఎల్లారెడ్డి,వెంకటరమణా గౌడ్, జయతేజ,సంపత్ గౌడ్,యాదగిరి గౌడ్, శేఖర్ మరయు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

**మొదటిపేజీ తరువాయి..**

స్వయంగా మంత్రి సవితతో పాటు–, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు. జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం కల్లితండాలో జరుగనున్నాయి. జవాన్ అంత్యక్రియలకు డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత , మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ– సీఎం, మంత్రులు లోకేష్, అనిత హాజరుకానున్నారు. ముందుగా మురళీ నాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించి, కుటు–ంబసభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. డిప్యూటీ– సీఎం, మంత్రుల రాక నేపథ్యంలో కల్లితండాలో యుద్ధ ప్రాతిపదికన అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు– చేస్తున్నారు. అలాగే అంత్యక్రియల్లో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, వీఐపీలు పాల్గొననున్నారు. వీఐపీల రాకతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు– చేస్తున్నారు. వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ పరామర్శించారు. ఈ సందర్భంగా జవాన్ తల్లిదండ్రులకు ఒక నెల వేతనం ఆర్థిక సాయం చెక్‌ను ధర్మతేజ అందజేశారు. మురళీ నాయక్ కుటు–ంబానికి అన్ని విధాలా అండగా ఉంటామంటూ కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అలాగే




మురళీనాయక్ కుటు–ంబాన్ని మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ పరామర్శించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే వీడియో కాల్ ద్వారా మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. వీర జవాన్ విగ్రహాన్ని మురళి నాయక్ జన్మస్థలమైన ముంబైలో ఏర్పాటు– చేస్తామని ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు– ప్రకటించారు. ఈనెల 12న మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు.

## ఈ యేడాది ముందుగానే రుతు పవనాలు

**మొదటిపేజీ తరువాయి..**

భావిస్తాం. అయితే 2009లో నైరుతి రుతుపవనాలు మే 23నే ప్రవేశించాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు అంచనాల కంటే చాలా ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయి. సెప్టెంబరు 17న రుతుపవనాల ఉపసంహరణ ప్రారంభమవుతుంది. ఆ తదుపరి నెల 15 నాటికి ఇది ముగుస్తుంది. ఈసారి వర్షపాతం సాధారణం కంటే అధికంగా నమోదు అవుతుందని ఐఎండీ ఏప్రిల్ నెలలోనే తెలిపింది. సాధారణం కంటే తక్కువగా వర్షపాతం కురిసే ఎల్‌నినో పరిస్థితులు లేవని చెప్పింది. భారత్‌లో 52 శాతం నికర సాగు భూమికి వానలే ఆధారం. భారత్‌లోని వ్యవసాయ ఉత్పత్తిలో దీని నుంచి 40 శాతం దిగుబడి వస్తుంది. ఇండియాలో ఆహార భద్రతతో పాటు– ఆర్థిక స్థిరత్వానికి నైరుతి రుతు పవనాలది ప్రధాన పాత్ర. 'నాలుగు నెలల రుతుపవన కాలంలో (జూన్ నుంచి సెప్టెంబర్ వరకు) భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు– 87 సెంమీలో 105 శాతం వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశాం' అని అధికారులు అప్పట్లో ప్రకటించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా భారతదేశంలో దాదాపు 87 సెంమీ వర్షం పడుతుంది. దీనిని దీర్ఘకాలిక సగటు– అంటారు. ఈ సంవత్సరం మాత్రం మొత్తం వర్షపాతం 87 సెంమీలో 105 శాతం ఉంటు–ందని అంచనా వేశారు. అంటే 91.35 సెంమీ వర్షపాతం పడుతుందని అంచనా వేసినట్లు– లెక్క. దేశ వ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి నైరుతి రుతుపవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.



## కాల్పుల విరమణపై అఖిలపక్షం

**మొదటిపేజీ తరువాయి..**

మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇకపోతే భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు– జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇదే ఒప్పందం రెండ్రోజుల ముందు జరిగి ఉంటే కొంత రక్తపాతాన్ని, కొన్ని జీవితాలను కాపాడిటనట్లయ్యేదని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్స్ సరిహద్దుల్లో కాల్పుల విరమణకు అంగీకరించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాడుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉపశమనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ఉందని ఒమర్ అబ్దుల్లా అన్నారు. భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతూ యుద్ధం దిశగా అడుగులు పడుతుండటంపై జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ చీఫ్ మెహబూబా ముఫ్తీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉపఖండంలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు భారత్ మొదట చొరవ చూపించాలని, నాయకత్వ పాత్రను పోషించాలని అన్నారు. సాఫ్ట్ పవర్, శాంతికి కట్టుబడి ఉండటమే భారత్ నిజమైన శక్తి అని చాటిచెప్పేందుకు ఇదే తగిన తరుణమని పేర్కొన్నారు. భారత్, పాక్ మధ్య పరస్పర దాడులపై అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌కు ఫోన్ చేసి భారత్‌తో పెరిగిన ఉద్రికత్తలను తగ్గించుకోవాలని కోరిన నేపథ్యంలో మెహబూబా ముఫ్తీ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాల మధ్య ఉగ్రిత్తల విషయంలో ఒక దశదాటి జోక్యం చేసుకోలేమని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్యానించారని, ఇప్పుడు మార్కో రూబియో సైతం పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌ను ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని కోరారని ముఫ్తీ తెలిపారు. నిలకడలేని అంతర్జాతీయ మద్దతు వైపు మొగ్గడానికి బదులు, ఉద్రిక్తతలు తొలగేందుకు భారత్ మొదటి అడుగు వేయాలని ఆమె సూచించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967